ప్రజాశక్తి
మంగళవారం 25 ఫిబ్రవరి 2025
8 పేజీలు
ఎన్‌టిఆర్
కృష్ణా

సోషల్ మీడియాలో

లక్ష్మణరావుపై దుష్ప్రచారం

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి, డిజిపి, కలెక్టర్, ఎస్‌పిలకు ఫిర్యాదు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

గత కొద్ది రోజులుగా సోషల్ మీడియా వేదికగా కొందరు వ్యక్తులు దురుద్దేశంతో తనపై దుష్ప్రచారం చేస్తున్నారని పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి, సిట్టింగ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు సోమవారం రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు. అలాగే చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, ఎపి డిజిపి, గుంటూరు జిల్లా కలెక్టర్, ఎస్‌పిలకు తన ఎన్నికల చీఫ్ ఏజెంట్, న్యాయవాది ఎస్.రమేష్ బాబుతో కలిసి లక్ష్మణరావు ఫిర్యాదు చేశారు. తగిన ఆధారాలు సమర్పించారు. ఈనెల 27న జరిగే ఉమ్మడి కష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కొన్నేళ్ల క్రితం మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డికి ప్రజా సమస్యల పరిష్కారానికి వినతిపత్రం ఇస్తున్న సమయంలో కిందపడిన కాగితాలను తీసుకునే ప్రయత్నంలో కిందకు వంగిన తన వీడియోలను ఎడిట్ చేసి "జగన్మోహనరెడ్డి పాదాలపై పడిన కె.ఎస్.లక్ష్మణరావు" అని సోషల్ మీడియాలో ఫొటోలు, వీడియోలు పెట్టి ఓటర్లలో గందరగోళం సష్టిస్తున్నారని ఫిర్యాదు చేశారు. రాజకీయ లబ్ధి పొందాలనే చేస్తున్న ఈ దుష్ప్రచారంపై విచారణ జరపాలని కోరారు. బాధ్యులపై తగిన సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, విచారణ జరిపి నిందితులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కె.ఎస్.లక్ష్మణరావు గతంలో మూడు పర్యాయాలు శాసనమండలి సభ్యులుగా అనేక ప్రజా సమస్యల పరిష్కారానికి అవిరళ కషి చేశారు. ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) సభ్యునిగా మచ్చలేని ప్రజా జీవితం గడిపిన విషయం తెలిసిందే.

నిరుద్యోగుల జీవితాలతో

ప్రభుత్వం చెలగాటం



- గ్రూప్ -2 మెయిన్స్ రాసిన వారిలో ఆందోళన
- రోస్టర్ పాయింట్లపై కోర్టు తీర్పు రాకుండానే పరీక్ష నిర్వహణ
- గతంలో 2018 గ్రూప్-1 మెయిన్స్‌ను రద్దు చేసిన హైకోర్టు

ప్రజాశక్తి-కృష్ణా ప్రతినిధి

నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోంది. ఎంఎల్‌సి ఎన్నికల్లో లబ్ధి కోసం గ్రూపు-2 మెయిన్స్ పరీక్షలు హడావుడిగా నిర్వహించడం దీనికి అద్దం పడుతోంది. రోస్టర్ విధానంలో తప్పులపై కోర్టు తీర్పు వచ్చే వరకు పరీక్ష నిర్వహించొద్దని అభ్యర్థులు ఎంత మొత్తకున్నా పెడచెవిన పెట్టడం విమర్శలకు తావిస్తోంది. 2023లో డిసెంబర్‌లో 899 పోస్టులకు గ్రూపు-2 నోటిఫికేషన్‌ను అప్పటి ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నోటిఫికేషకు సంబంధించి రోస్టర్ విధానంలో అనేక తప్పులు జరిగాయని అభ్యర్థులు ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. రోస్టర్ విధానంలో తప్పులు దొర్లినట్లు ప్రభుత్వం కూడా అంగీకరించింది. అభ్యర్థులు కోర్టుకు వెళ్లారు. అయితే కోర్టు తీర్పు రాకుండానే, రోస్టర్ పాయింట్లలోని లోపాలను సవరించకుండానే ఆదివారం ప్రభుత్వం హడావుడిగా మెయిన్స్ పరీక్ష నిర్వహించడం విమర్శలకు తావిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 79 వేల మందికిపైగా పరీక్షలకు హాజరవ్వగా, ఒక్క విజయవాడలోనే 7,376 మంది పరీక్షలు రాశారు.

ఎన్నికలకు ముందు కూటమి నేతలు ఈ నోటిఫికేషన్లో రోస్టర్ పాయింట్లలో నెలకొన్న లోపాలను సవరించి పరీక్షలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. కానీ వీటిని సవరించకుండానే ఎపిపిఎస్‌సి మెయిన్స్ పరీక్షలు నిర్వహించింది. రోస్టర్ (మిగతా 2లో)

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపిద్దాం

రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు పిలుపు

వార్త 2లో

కరపత్రాన్ని విడుదల చేస్తున్న దళిత, గిరిజన, శ్రామిక, ప్రజా సంఘాల నాయకులు

దారి దోపిడీ ముఠా అరెస్టు 3 లో

సత్యనారాయణ జీవితం ఆదర్శం 5 లో

ఎంఎల్‌సి ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

ఎన్నికల ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

ఈ నెల 27న జరగనున్న కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. సోమవారం నగరంలోని పటమట బాలుర ఉన్నత పాఠశాల, లయోలా కళాశాలలోని వివిధ పోలింగ్ స్టేషన్లను ఆయన తనిఖీ చేశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాల కల్పన విషయంలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని అధికారులకు స్పష్టం చేశారు. ప్రలోభాలకు తావులేని, స్వేచ్ఛాయుత, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలన్నారు. జిల్లాలో మొత్తం 112 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, ఒక్కో పోలింగ్ స్టేషన్‌కు ఒకరు చొప్పున మొత్తం 112 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించి శిక్షణ కూడా ఇచ్చినట్లు తెలిపారు. అన్ని పోలింగ్ స్టేషన్లలోనూ వెబ్‌క్యాస్టింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. కలెక్టర్ వెంట విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య తదితరులు ఉన్నారు.

మద్యం దుకాణాలు మూసి వేయాలి

ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో ఎన్‌టిఆర్ జిల్లా పరిధిలో మద్యం అమ్మకాలు జరగకుండా మద్యం దుకాణాలను 48 గంటల పాటు మూసి ఉంచాలని కలెక్టర్ లక్ష్మీశ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 135 సీ ప్రకారం ఈసీఐ, ఏపీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ ఆదేశాలివ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఈ నెల 25వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి 27వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు డ్రై డే అమల్లో ఉంటుందని తెలిపారు.

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపిద్దాం

రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు పిలుపు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

రానున్న ఎంఎల్‌సి ఎన్నికల్లో నీతికి, నిజాయితీకి కట్టుబడి పని చేసే పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని, కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల అభ్యర్థి కె.యస్.లక్ష్మణరావు, ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల అభ్యర్థి దిడ్ల వీరరాఘవులుకు, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ అభ్యర్థి కె.విజయగౌరిలకు మద్దతు తెలపాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. శాసనమండలిని 2007లో పునరుద్ధరించిన తరువాత ఇప్పటివరకు 14 మంది గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీలుగా గెలుపొంది 18 ఏళ్లుగా రాజ్యాంగ లక్ష్యాలకు, ఆశయాలకు కట్టుబడి పని చేసిన పిడిఎఫ్ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అన్నారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో దళిత, గిరిజన, శ్రామిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు పదవీ కాలంలో నిజాయితీతో, సమాజం పట్ల నిబద్ధతతో పని చేశారన్నారు. దళిత గిరిజనులకు రావాలిసిన నిధుల గురించి శాసనమండలిలో ప్రస్తావించారన్నారు. శాసన మండలిలో నిర్మాణాత్మక ప్రతిపక్షంగా ఉంటూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికులు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, నిరుద్యోగులు, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, వైద్య, ఆరోగ్య ఉద్యోగులు, సమగ్రశిక్ష ఉద్యోగులు, కౌలు రైతులు, గురుకులాల సిబ్బంది తదితర సమస్యలన్నిటిని శాసన మండలిలో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేశారని చెప్పారు. వివిధ ప్రజా సమస్యలపై నిర్వహించిన పోరాటాలకు మద్దతు ఇచ్చారని తెలిపారు ఈ నెల 27న జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో లక్ష్మణరావుని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో డిబిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయ్‌కుమార్, బహుజన నాయకులు కొలనకొండ శివాజీ, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల వీరాస్వామి, దళిత నాయకులు బాలు, కోటేశ్వరరావు, డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి క్రాంతి కుమార్, జైభీమ్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతా వెంకటేశ్వర్లు, దళిత జాగృతిసేన రాష్ట్ర అధ్యక్షులు కె గణేష్‌బాబు, కనకరాజు, కెవిపియస్ జిల్లా కార్యదర్శి జి.నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం చెలగాటం

విధానంలో లోపాలపై కోర్టు తీర్పు వ్యతిరేకంగా వస్తే మళ్లీ పరీక్షలు నిర్వహించాల్సి వస్తుంది. అందుకే కోర్టు తీర్పు వరకు ఆగాలని అభ్యర్థులు వేడుకున్నా ప్రభుత్వం వినకుండా నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటోంది.

కాలయాపనకు అవకాశం !

ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలను సుదీర్ఘకాలం భర్తీ చేయకపోవడంతో ఎన్నో ఏళ్లుగా నిరుద్యోగులుగా ఉన్న అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పరీక్షలు రాశారు. ఇప్పుడు వీరంతా ఆందోళన చెందుతున్నారు. లోపాలు సవరించి మరో పది రోజుల్లో పరీక్షలు నిర్వహిస్తే ప్రభుత్వానికి ఎటువంటి నష్టం లేకపోయినా ఎంఎల్‌సి ఎన్నికల్లో లబ్ధిపొందాలనే రాజకీయ దురుద్దేశంతోనే హడావుడిగా పరీక్ష నిర్వహించారనే విమర్శలు వస్తున్నాయి. ఎన్నికలు పూర్తయిన తర్వాత కోర్టు తీర్పు అంటూ ఉద్యోగాలు భర్తీ చేయకుండా కాలయాపన చేసే అవకాశం ఉందని నిరుద్యోగులు వాపోతున్నారు.

గతంలో 2018 గ్రూప్-1 మెయిన్స్‌ను రద్దు చేసిన కోర్టు

ఎపిపిఎస్‌సి 2018లో నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను హైకోర్టు గతంలో రద్దు చేసింది. పరీక్ష పేపర్ల వ్యాల్యూయేషన్‌లో లోపాలను ఎత్తి చూపింది. మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈక్రమంలోనే రోస్టరు పాయింట్లను సవరించకుండానే గ్రూపు 2 పరీక్షలు నిర్వహించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.

అదనంగా వసూలు చేస్తే సహించేది లేదు

- దీపం-2 అమలు ప్రగతికి లబ్ధిదారుల సంతృప్తే గీటురాయి
- ఫిర్యాదులు రుజువైతే ఏజెన్సీ లైసెన్సుల రద్దు : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ

దీపం-2 పథకం ద్వారా అందించే ఉచిత గ్యాస్ సిలిండర్లకు లబ్ధిదారుల నుంచి అదనంగా ఒక్క రూపాయి వసూలు చేసినా సహించేది లేదని, ఫిర్యాదులు రుజువైతే సంబంధిత గ్యాస్ ఏజెన్సీల లైసెన్సులు రద్దు చేస్తామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరించారు. జిల్లాలో దీపం-2 పథకం అమలు, ఐవీఆర్‌ఎస్ సర్వే నివేదికలు, ఫిర్యాదులపై చర్యలు తదితరాలపై చర్చించేందుకు కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన సోమవారం కలెక్టరేట్‌లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దీపం-2 పథకాన్ని అత్యంత పారదర్శకంగా, జవాబు దారీతనంతో అమలుచేసే విషయంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందన్నారు. పథకం అమలు ప్రగతికి లబ్ధిదారుల సంతృప్తే గీటురాయని అన్నారు. ఇప్పటివరకు పథకం ద్వారా 4,05,611 మంది ఖాతాల్లో దాదాపు రూ.32.19 కోట్లు జమ అయిందన్నారు. అయితే ఉచిత గ్యాస్ పథకం కింద ముందు చెల్లించే అసలు బిల్లుకు అదనంగా డెలివరీ బాయ్స్ కొంత మొత్తాన్ని వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయని, ఇలాంటి ఫిర్యాదులకు సంబంధిత గ్యాస్ ఏజెన్సీ డీలర్లు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఐవీఆర్‌ఎస్ సర్వే ఆధారంగా మొదటి విడతలో తొమ్మిది మంది ఎల్‌పీజీ డీలర్లకు, రెండో విడతలో ఐదు మందికి షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్‌వో ఎ.పాపారావు, జిల్లా లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కంట్రోలర్ కృష్ణచైతన్య తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL JUNIOR CIVIL JUDGE: AT BHONGIR
O.S.No.115 OF 2020

Between:
Arige @ Nakkirtha Premalatha and another ... Plaintiffs
AND
Nakkirtha Sathaiah and others ...Defendants

To
5. Kalarikal Balachander, S/o. K. Rama Krishna, R/o. Flat No.001, Vasu Apartments, Kalyan Nagar, Dilsukhnagar, Hyderabad-500 060.
6. D.V. Phanindhar, S/o. D.S. Rama Krishna, R/o. H.No.6-1-43/1, Bonalavari Street, Bhadrachalam, Khammam District-507 111.
7. Maddu Kishore, S/o. Madhusudhana Rao, R/o. Behind Devanam, Sathya Sai Street, Visannapeta, Krishna District 521 215.
8. Sirigiri Sankara Reddy, S/o. Sirigiri Chinnapa Reddy, R/o. H.No. 8-5-2, Muktheshwara Rao Street, Ramaswamypet, Tenali Post, Guntur District.
9. Padmanabhuni Ravi Kumar, S/o. P. Venkateshwara Rao, R/o. H.No. 8-2-66/1, Market Road, Bhadrachalam, Khammam District - 507 111.
10. V. Anuradha, W/o. D. Balagangadhara Rao, R/o. Flat No.205, Pravalika Towers, Nizampet Road, Hydernagar, Kukatpally, Hyderabad - 500 072.
11. Gavara Ratna Sailaja, D/o. G. Nageshwara Rao, R/o. H.No.9-166/3, Jyothi Colony, Balaji Nagar, JJ Nagar Post, Secunderabad - 500 087.

NOTICE

That the above case is filed by the plaintiffs against the defendants for Partition and Separate Possession of their 2/5th share out of the suit schedule property and also to declare the Registered Documents to the extent of the suit schedule property as null and void and not binding on them and said matter is posted on 06-03-2025 for your appearance. If you fail to appear on 06-03-2025 at 10.30AM before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided experte as per law.

(BY ORDER OF THE HON'BLE COURT)
S. SREEKANTH
ADVOCATE: BHONGIR

IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE (JUNIOR DIVISON), GUDIVADA
O.S. 63/2021

Between:
Sailada Sivarama Prasad .... Plaintiff
And
1) Abdul Rub (Died)
2) Abdul Vayas Ahmad
3) Abdul Khaza S/o Abdul Rub, aged 25 years, Tapimestry, R/o D.No. 6-280-1, Pedaveedhi, Gudivada.
(2nd and 3rd Defendents are added as L.Rs of Deceased, 1st plaintiff as per the order of Hon'ble Court in I.A. 361/2023, dated 2-8-2023) ...Defendants

పై నెంబరు దావాలో 3వ ప్రతివాదికి దావా సమన్లు అమలు నిమిత్తం ది. 19-3-2025 నాటికి వాయిదా అయివున్నది. సదరు తేదీన 3వ ప్రతివాది పై కోర్టువారి ఎదుట ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, తన న్యాయవాది ద్వారా గానీ హాజరయి ఆక్షేపనలు తెలుపుకో వలెను. లేనిచో శ్రీ కోర్టువారు మీ పరోక్షమున తీర్మానం చేయుదురని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదాతేది : 19-3-2025
గుడివాడ
ది.20-2-2025

కె.మురళి,
అడ్వకేట్, గుడివాడ.
సెల్ : 9440117659.

మహారాజశ్రీ గన్నవరం సివిల్‌జడ్జి ఎల్‌జడ్జి సీనియర్ డివిజన్
వారి కోర్టు నందు
E.P. No. 75/2019 in OS No. 403/2013

బిట్వీన్
దుట్టా రమణ, S/o Late నాగేశ్వరరావు, వ్యాపారం, R/o డోర్ నెం. 1-20, కె.కొత్తపాలెం, మోపిదేవి మండలం, కృష్ణాజిల్లా. .... D.Hr.
అండ్
శ్రీమతి తమ్మన ధనలక్ష్మి, W/o వెంకట శివ మల్లిఖార్జునరావు, వ్యాపారం: R/o డోర్ నెం. 2-24, శ్రీకాకుళం, ఘంటసాల మండలం, కృష్ణాజిల్లా. ...J.Dr.

పై నెంబరు E.P నందు డిక్రీ బాకీని జెడిఆర్ మీద రాబట్టుకొనుటకు ఈ దిగువ షెడ్యూలు ఆస్తివేలం నిమిత్తం ది. 11-3-2025వ తేదీకి వాయిదా వున్నది. కనుక వాయిదారోజు ఉదయం 10-30 గం.ల లగాయతు శ్రీ కోర్టువారి ఎదుట వేలం జరుగును. కనుక పాటదారులు పాటలో పాల్గొనవచ్చును.

షెడ్యూలు: కృష్ణాజిల్లా, పామర్రు సబ్ రిజిస్ట్రారు వారి ఇలాఖా పమిడిముక్కల మండలం, లంకపల్లి గ్రామంలోని ఆర్.ఎస్. నెం. 45 నందు 775 చ॥గ॥ స్థలం అందుగల ఎసిసి రేకులషెడ్ (with Door No. 1-116) నందు గల రైస్‌మిల్లు, ఫ్లోర్‌మిల్లులతో పాటు అందుకు సంబంధించిన యావత్ పరికరాలతో సహా. వున్న ఆస్థిని వేలం వేయుదురు.

సదరు ఆస్తి హద్దులు :
తూర్పు : జిల్లా పరిషత్ రోడ్డు
దక్షిణం :పంచాయతీ రోడ్డు
పడమర : గంటా రామచంద్రరావుగారి స్థలం
ఉత్తరం : తమ్మన వెంకట శివ మల్లిఖార్జునరావు గారి స్థలం

D.Hr. Value: Rs. 5,00,000/-
F. A. Value:Rs. 8,00,000
వేలం తేది : 11-3-2025
గన్నవరం,

ఎస్.టి.జి. నీరజ,
అడ్వకేట్ ఫర్ డిహెచ్‌ఆర్
సెల్ నెం. 93948 34166

IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE (JUNIOR DIVISON), GUDIVADA
I.A. NO. 91/2021 IN O.S. 63/2021

Between:
Sailada Sivarama Prasad ...Petitioner / Plaintiff
And
1) Abdul Rub (Died)
2) Abdul Vayas Ahmad
3) Abdul Khaza S/o Abdul Rub, aged 25 years, Tapimestry, R/o D.No. 6-280-1, Pedaveedhi, Gudivada.
(2nd and 3rd Respondents are added as L.Rs of Deceased, 1st plaintiff as per the order of Hon'ble Court in I.A. 362/2023, dated 2-8-2023)
... Respondents / Defendants

పై నెంబరు I.A. NO. 91/2021 నందు 3వ రెస్పాండెంట్‌నకు నోటీసు అమలు నిమిత్తం ది. 19-3-2025 నాటికి వాయిదా అయివున్నది. సదరు తేదీన 3వ రెస్పాండెంట్ పై కోర్టువారి ఎదుట ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, తన న్యాయవాది ద్వారా గానీ హాజరయి ఆక్షేపనలు తెలుపుకో వలెను. లేనిచో శ్రీ కోర్టువారు మీ పరోక్షమున తీర్మానం చేయుదురని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదాతేది : 19-3-2025
గుడివాడ
ది.20-2-2025

కె.మురళి,
అడ్వకేట్, గుడివాడ.
సెల్ : 9440117659.

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, విజయవాడ.
ఇ.పి నెం: 81/2021 ఇన్ ఒ.యస్ నెం:35/2019

బిట్వీన్ :
భవిరిశెట్టి శ్రీనివాస్ .... డిక్రీహోల్డార్
మరియు
షేక్ నజీర్ బాషా..................జడ్జిమెంట్ డెటార్
సేల్ ప్రకటన

కృష్ణాజిల్లా, పటమట సబ్ రిజిష్టార్ ఇలాకా, విజయవాడ తాలుకా, జవహర్ ఆటోనగర్ లోని జె.డి.ఆర్ కు సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములు కలిగి,ఈ దావా బాకీ క్రింద ఫైలు జప్తు కాబడి, ఈ ఇ.పి బాకీ క్రింద ది.10-03-2025వ తేది ఉదయం 10.00 గంటల లగాయతు పై కోర్టు వారి ఎదుట వేలము జరుపబడును. ఆర్.ఎస్ నెం:152, బ్లాక్ నెం: ఎ1, ప్లాట్ నెం: 66, అసెస్మెంట్ నెం:36260/1, డోర్ నెం.55-3-32 దాఖలా 100 చ.గ. సరిసమానమైన 83.61 చ.మీటర్లు మరియు ఆర్.సి.సి బిల్డింగ్ కన్‌స్ట్రక్సెడ్ గ్రౌండ్ ఫ్లోర్ మరియు 1వ ఫ్లోర్‌కు హద్దులు:
తూర్పు: 60.0 అడుగుల వెడల్పు గల రోడ్డు అ.24.0లు, దక్షిణం: కర్రి నాగూర్ గారి ఆస్తి అ.37.6లు, పడమర: బొక్కసం ప్రభాకరరావు ఆస్తి 24.0లు, ఉత్తరం: బొక్కసం ప్రభాకరరావు ఆస్తి అ.37.6లు,

డి.హెచ్.ఆర్ వాల్యూ...............రూ.30,00,000/-
అమీనా వాల్యూ....................రూ.40,00,000/-

1) ఇ.సి దాఖలా మార్టిగేజి యర్రంశెట్టి రాఘవయ్యపేరు మీద ఉన్నందున దానికి లోబడి వేలం జరుపబడును. 2) యం.సి దాఖలా ఎట్టి బాకాయిలు లేవు. (శ్రీకోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఇట్లు:- అన్నపురెడ్డి శ్యామసుందర రెడ్డి, అడ్వకేట్,
డోర్ నెం: 24-3-4, ప్లాట్ నెం: 108, సిద్ధార్థ అపార్టుమెంట్స్, ఐనాక్స్ థియేటర్ ప్రక్కన, గాంధీనగర్, విజయవాడ-520003, మొబైల్ నెం:9866338299

గ్రామ పంచాయతీ కార్యాలయం - పెనమకూరు
టెండరు ప్రకటన

ఆర్ఓసినెం.06/2025 **తేది. 22-2-2025**

కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు మండలం పెనమకూరు గ్రామ పంచాయతీ నందు 1-4-2025 నుండి 31-3-2026 వరకు అనగా ఒక సంవత్సర కాలము ఈ దిగువ తెలిపిన సిబ్బంది సేవలను కాంట్రాక్ట్ లేబర్ పద్దతిపై పని చేయుటకు ది. 28-02-2054వ తేదిన మధ్యాహ్నం 01-00 గ॥లకు సీల్డు టెండర్లు పంచాయితీ కార్యదర్శిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడి అదే రోజు సాయంత్రం 04-00 గంటలకు టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును.

వ.నెం.	పని వివరం	పనికాలము	ధరావత్తు
1.	వీధులు శుభ్రపరుచుటకు 4 వ్యక్తుల సేవలు (స్వీపర్లు)	1-4-2025 నుండి 31-3-2026 వరకు	రూ. 1000/-
2.	ట్యాంక్ వాచర్ స్కీమ్ నిర్వహణ 1 వ్యక్తి సేవలు (ఫిట్టర్)	"	రూ. 1000/-
3.	వీధి దీపములు రిపేర్లు స్విచ్ బోర్డు ఆపరేషన్ 1వ్యక్తి సేవలు (ఎలక్ట్రీషియన్)	"	రూ.1000/-
4.	స్వీపర్ కమ్ అటెండర్ 1వ్యక్తి సేవలు	"	రూ.1000/-

గమనిక: 1. గతంలో అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.
2. పంచాయతీ నిధుల లభ్యతను బట్టి వేతనం చెల్లింపు.
3. టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.

శ్రీమతి ఎన్. గంగాభవాని
సర్పంచ్
గ్రామ పంచాయితీ, పెనమకూరు

సం// కె.పిచ్చయ్య
గ్రామ పంచాయితీ కార్యదర్శి
పెనమకూరు, తోట్లవల్లూరు (మం)

గ్రామపంచాయితీ కార్యాలయం - ఎనికేపాడు
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 20/2025 **తేది: 22-02-2025**

యన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ రూరల్ మండలం, ఎనికేపాడు గ్రామపంచాయితీ కార్యాలయము నందు 2025-26వ ఆర్థిక సం॥మునకు ఈ దిగువ తెల్పిన పనులు కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు కాంట్రాక్టు సిబ్బందిని సప్లయ్ చేయుటకు ది:04-03-2025వ తేది ఉదయం గం॥ 11-00లకు సీల్డు టెండర్లు గ్రామపంచాయితీ కార్యదర్శి వారిచే గాని వారి వలన అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తీసుకొనబడును, అదేరోజు ఉదయం గం॥11-30 ని.లకు హాజరైన టెండరు దారుల సమక్షములో టెండర్లు తెరువబడును మిగిలిన వివరములు ఆఫీసు పనివేళలయందు తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

వ॥నెం	పనిపేరు	కావల్సినసిబ్బంది	టెండరు కాలము	ధరావత్తు
1.	గ్రామపంచాయితీ పారిశుధ్య పనుల నిర్వహణకు స్వీపర్లు మరియు డ్రెయిన్ క్లీనర్లు	40 మందిని సప్లైచేయుటకు	1-4-2025 నుండి 31-3-2026 వరకు ఒక సం॥ర కాలము	5000/-
2.	వీధిదీపముల నిర్వహణము ఎలక్ట్రీషియన్లు	(2) ఇద్దరు వ్యక్తులను సప్లైచేయుట	"	
3.	మంచినీటి సరాఫరా నిర్వహణకు పైపు లైను ఫిట్టర్లు	(3) ముగ్గురు వ్యక్తులను సప్లైచేయుట	"	
4.	ట్రాక్టర్లు డ్రైవర్లు మరియు వ్యాన్ డ్రైవరు	(5) ఐదుగురు వ్యక్తులను సప్లైచేయుట	"	

నోట్: 1. గ్రామపంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరపబడును.
2. గతములో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

యం.యస్.విద్యాధర్, పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయితీ, ఎనికేపాడు

లక్ష్మణరావును గెలిపించాలని కరపత్రాల పంపిణీ

చల్లపల్లి మండలంలో...

గన్నవరం మండలంలో..

ప్రజాశక్తి-చల్లపల్లి : కృష్ణా-గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గ పిడిఎఫ్ అభ్యర్థి కె.ఎస్‌లక్ష్మణరావు విజయాన్ని కోరుతూ మొవ్వ మండలం నరసన్నపాలెం సీఐటీయ మండల కార్యదర్శి కే. రాజశేఖర్ శనివారం ప్రచారం నిర్వహించారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ నిరంతరం ప్రజలకు అందు బాటులో ఉంటు ప్రజా సమస్యలపై శాసనమండలిలో పోరాడుతున్న వ్యక్తి కె యస్ లక్ష్మణ్ రావు అని అన్నారు. అధ్యాపక, ఉపాధ్యాయ, పెన్షనర్లు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, కార్మిక, కర్షక, మహిళ వివిధ సంఘాలు బలపరిచిన కేఎస్ లక్ష్మణ్‌రావుకు ఈ నెల 27న జరగనున్న ఎన్నికల్లో మీ మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు **ప్రజాశక్తి-గన్నవరం :** గన్నవరంలోని రాయనగరు రామ్ నగర్ అదేవిధంగా పామర్తి నగర్ తదితర చోట్ల ప్రజాసంఘాల నాయకులు కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజా సంఘాల నాయకులు కళ్లం వెంకటేశ్వరావు, ఉదయ భాస్కర్, సాంబశివరావు,సిఐటియు నాయకులు మోటమర్రి నాగ బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** ఈనెల 27న కృష్ణా-గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో మేధావి విద్యావేత్త కేఎస్ లక్ష్మణరావు గెలిపించుకోవాలని వైసిపి అభిమాని యువనేత బడే గౌతమ్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ లక్ష్మణరావు శాసనమండలి సమస్యల పట్ల సమర్థవంతంగా తన గళాన్ని వినిపించ గలిగిన సమర్ధుడని నిగర్వి కేఎస్ లక్ష్మణ రావుకు పార్టీలకు అతీతంగా అవనిగడ్డ నియోజక వర్గంలోని పట్టబద్ధులంతా తమ ఓటు వేయాలన్నారు.

ఆదిశేషు కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న నాయకులు

ఆదిశేషు కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండల సిపిఎం కార్యదర్శిగా పనిచేస్తూ ఇటీవల మరణించిన బండి ఆదిశేషు కుటుంబ సభ్యులను సోమవారం సిపిఎం అనుబంధ సంఘాల నాయకులు పరామర్శించారు. కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ కరీముల్లా, రాష్ట్ర గీత కార్మిక సంఘం అధ్యక్షులు వాకా రామచంద్రరావు, కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంచకర్ల రంగారావు, మండల సిపిఎం కమిటీ సభ్యులు బెజవాడ నాగేశ్వరావు, కర్ర వెంకటేశ్వరావు, మోపిదేవి మండల సిఐటియు కార్యదర్శి సిరివెళ్ల రాజశేఖర్ తదితరులు ఆదిశేషు భార్య నిర్మల ను పరామర్శించి ధైర్యం చెప్పారు. మోపిదేవి మండలంలో సిపిఎం అభివద్ధికి ఆదిశేషు చేసిన కషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ ముల్పూరు సుధాకర్ ఆర్థిక తోడ్పాటుతో గుడ్లవల్లేరు ప్రధాన సెంటర్లో జగం మిల్క్ పార్లర్ వద్ద చలివేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ముందుగానే ప్రారంభించారు. ప్రధాన సెంటర్లో అనేక మంది బాటచారులకు, ప్రయాణికులకు దాహాన్ని తీర్చేందుకు ఎన్నో ఏళ్లగా సుధాకర్ ఆయన తండ్రి జ్ఞాపకార్థం చేస్తున్న ఈసేవ వెలకట్టలేనిదని లయన్స్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వైపిసి ప్రసాద్, జంగ మోహనరావు, నవాబు, చిట్టిబాబు, ఎన్ .కష్ణారావు పాల్గొన్నారు .**ప్రజాశక్తి-అవనిగడ్డ :** చైల్డ్ హూ డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పులిగడ్డ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని అవనిగడ్డ సీఐ యువకుమార్ ప్రారంభించారు. ఆదివారం మొదటి రోజు చలివేంద్రాన్ని సీఐ ఎస్ఐలు ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేశారు. గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, సంస్థ అధ్యక్షులు శ్రీనివాసరావు, సంస్థ కార్యదర్శి లీలా కృష్ణ పాల్గొన్నారు

ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రచారం

ప్రజాశక్తి-అవనిగడ్డ : రోజురోజుకు మానవాళి జీవనానికి ఉప్పుగా పరిణమిస్తు క్యాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులకు కారణమవుతున్న ప్లాస్టిక్ను నిర్మూలిద్దామంటూ అవనిగడ్డకు చెందిన చైల్డ్ హుడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అవనిగడ్డలో సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీ స్టాల్స్ వద్దకు వెళ్లి ప్లాస్టిక్ వాడవద్దు గాజు గ్లాసులు పంపిణీ చేశారు. అదేవిధంగా ప్లాస్టిక్ వల్ల వచ్చే వ్యాధుల గురించి వివరిస్తూ పురవీధులలో ర్యాలీ నిర్వహించి ప్లే కార్డులు చేత భూనీ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి అనిత ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు వస్తువులు వాడకంతో క్యాన్సర్ చర్మ వ్యాధులు వినికిడి సమస్య దష్టిలోపాలతో నేడు ప్రజలు ఎంతోమంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇది దష్టిలో

ప్లాస్టిక్ వాడవద్దని అవగాహన కల్పిస్తున్న చైల్డ్హుడ్ ప్రతినిధులు

పెట్టుకొని ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కవర్లు, బీచ్ వద్ద వాడుతున్న డిస్పోజల్ గ్లాసులను వాడటం విరమించుకోవాలన్నారు. ఆర్గనైజేషన్ అధ్యక్షులు మతి శ్రీనివాసరావు, సమస్త ప్రధాన కార్యదర్శి జివి లీలా కష్ణ సభ్యులువా బచ్చు మధుసూదన్‌రావు, డాక్టర్ స్టార్ రావు అన్నపురెడ్డి కృష్ణ, మోపిదేవి శ్రీనివాసరావు పాల్గొన్నారు

గ్యాస్ ఏజెన్సీలు అదనపు రుసుం వసూలు చేస్తే చర్యలు

- జిల్లా పౌరసరఫరాల అధికారి వి. పార్వతి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : దీపం-2 పథకం ద్వారా లబ్ధిదారులకు అందిస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్లకు లబ్ధిదారుల నుండి అదనంగా నగదు వసూలు ఫిర్యాదులు రుజువైతే గ్యాస్ ఏజెన్సీల లైసెన్సులు రద్దు చేస్తామని జిల్లా పౌరసరఫరాల అధికారి వి. పార్వతి అన్నారు. దీపం-2 పథకం అమలు, ఐవీఆర్ఎస్ సర్వే నివేదికలు, ప్రజల నుండి ఫిర్యాదులు తీసుకుంటున్న చర్యలపై సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజీ శాఖల అధికారులతో పాటు గ్యాస్ కంపెనీ దారులు, ఎల్పిజి డీలర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు.ఈ సమావేశంలో డిఎస్ఓ మాట్లాడుతూ ఎల్పిజి డెలివరీ బాయ్స్ వినియోగదారుల ఇంటి వద్ద సిలిండర్లను సరఫరా చేసే సమయంలో వినియోగదారుల నుండి నిర్ణీత మొత్తం కంటే అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నారని ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫిర్యాదులు అందుతున్నా యన్నారు. గ్యాస్ డెలివరీ బాయ్స్, గ్యాస్ సిలిండర్లను తూకం వేసి లబ్దిదారుల ఇంటి వద్ద అందచేయాలని, ఎట్టి పరిస్థితులలోనూ గ్యాస్ వినియోగదారుల రశీదులో ముద్రించిన ధరకన్నా అదనపు సొమ్ము వసూలు

సమావేశంలో మాట్లాడుతున్న పార్వతి

చేయరాదని, అలా అదనపు వసూలు చేసినట్లు ఫిర్యాదులు వస్తే సంబంధిత గ్యాస్ డెలివరీ బాయ్స్, పంపిణీదారుల పై చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా అదనంగా డబ్బులు వసూలు చేసినట్లయితే, వినియోగదారుడు సంబంధిత ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ సేల్స్ అధికారికి, మండల తహశీల్దార్/ పౌర సరఫరాల ఉప తహశీల్దార్ లేదా జిల్లా పౌర సరఫరాల అధికారి వారికి ఫిర్యాదు చేయవచ్చునని, లేదా టోల్ ఫ్రీ నెం. 1967 ద్వారా ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. ఈ సమావేశంలో తూనికలు కొలతల శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ టి. రాజేంద్రప్రసాద్, జిల్లాలోని వివిధ గ్యాస్ కంపెనీ దారులు ఎల్‌పీజీ డీలర్ల పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-ఉంగుటూరు : ఎఐ పండమెంటల్స్‌లో తర్ఫీదు తీసుకోవడం ద్వారా నూతన ఆలోచనలతో విద్యార్థులు వివిధ రంగాలలో

రాణించడానికి దోహదపడుతుందని హైదరాబాద్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రీ సోర్స్ పర్సన్ ఎన్ కిషోర్ అన్నారు. తేలప్రోలు ఉషా రామా ఇంజనీరింగ్ కళాశాల లో ఇసిఈ త్రతీయ సంవత్సరం విద్యార్థుల కు ఐబిఎం వారు నిర్వహించిన రెండు రోజుల వర్క్ షాప్ సోమవారం ముగిసింది. ఈ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా హాజరైన కిషోర్ ఎఐ పండమెంటల్స్ ద్వారా విద్యార్థులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇసిఈ విభాగం అధిపతి బి నాంచారయ్య, కళాశాల డీన్ ప్రిన్సిపల్ డాక్టర్ జివికెఎస్ వి ప్రసాద్, డాక్టర్ పివి దర్మరాజన్, టి శ్రీధర్ బాబు పాల్గొనగా తొలుత కార్యక్రమాన్ని చైర్మన్ సుంకర రాంబ్రహ్మం ఉపన్యాసం తో ప్రారంభం చేశారు.

పిహెచ్‌సిలో మహిళా ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : తోట్లవల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా ఉద్యోగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించడానికి ఒక ఉన్నత ఉద్యోగాధికారి వచ్చారు. పీహెచ్సిని పరిశీలిస్తుండగా వ్యాక్సిన్ నిల్వ ఉంచే ఐఎల్ఆర్ బాక్స్ ను పరిశీలించారు. అందులో 3 పాల బాటిల్లు ఉన్నాయి. ఇది ఎవరు పెట్టారు ఇక్కడికి ఎలా వచ్చాయి అని ఆయన సిబ్బంది ప్రశ్నించగా ఎవరూ సమాధానం చెప్పలేదు. దీంతో ఫార్మసిస్టు సుష్మపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం విధుల్లోకి వచ్చిన డాక్టర్ సాయిప్రసన్న సిబ్బందిని పాలబాటిళ్ల వ్యవహారంపై నిలదీసి అడిగారు. అనురాధ అనే స్వీపర్, శ్రీమన్నారాయణ అనే వ్యక్తికి ఆ బాటిల్ ఇచ్చి లోపల పెట్టమన్నానని తెలిపారు. దీంతో శ్రీమన్నారాయణ ఆ బాటిల్ ను ఐఎల్ఆర్ వ్యాక్సిన్ బాక్స్‌లో నిల్వ చేశాడని తేలింది. డాక్టర్ సాయి ప్రసన్న అనురాధను, శ్రీమన్నారాయణ మందలించారు. అనురాధ మనస్థాపానికి గురై ఫ్లోర్ క్లీనింగ్ చేసే ఫినాయిల్ బాటిల్ లో ఉన్న లిక్విడ్‌ని తాగింది. అనురాధకు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్య కోసం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఆరుగురు జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-ఉయ్యూరు : పెదఓగిరాల గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను సోమవారం అదుపులోకి తీసుకుని వారి వద్దనుంచి రూ.21వేల నగదు, 3 మోటార్ సైకిళు స్వాధీనం చేసుకొని కేసునమోదుచేసినట్టు ఉయ్యూరు రూరల్ ఎస్సై కె సురేశ్ బాబు తెలిపారు. పేకాట, కోడిపందేలు నిర్వహించేవారు, పందేలు వేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, గ్రామస్తులు సమాచారం అందించాలని ఎస్సై కోరారు.

దారిదోపిడీ ముఠా అరెస్టు

- సొత్తు స్వాధీనం

ప్రజాశక్తి-కంకిపాడు : రాత్రి సమయాల్లో దారికాచి దోపిడీలకు పాల్పడుతున్న ముఠాను కంకిపాడు పోలీసులు అరెస్టు చేశారు. ఈ ముఠాకు సంబంధించిన వివరాలను కంకిపాడు పోలీస్‌స్టేషన్‌లో గన్నవరం డిఎస్పీ సిహెచ్ శ్రీనివాసరావు విలేకరుల సమావేశంలో వివరించారు. ఈనెల 18న ప్రొద్దుటూరుకి చెందిన వ్యక్తి హైవేపై ఒంటరిగా బైక్‌పై ఇంటికి వెళుతున్న సమయంలో అదును చూసి వెనకాల రెండుబైక్‌లతో వచ్చిన దారి దోపిడీ దొంగల ముఠా అడ్డగించి, 10 వేల నగదును లాక్కుని పరారైయ్యారు. బాధితుడు పోలీసులను ఆశ్రయించడంతో కంకిపాడులో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలించి దర్యాప్తు వేగవంతం చేశారు. బైక్‌లపై తిరుగుతున్న వారిపై నిఘా పెంచడంతో ఈడుపుగల్లు వద్ద అనుమానాస్పదంగా సంచారిస్తున్న నలుగురిని అదుపులోకి విచారణ చేపట్టడంతో దారిదోపిడీ సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. విలాసాలకు అలవాటు పడి సులభంగా సంపాదనలే ధ్యేయంగా ముఠాగా ఏర్పడి దొంగతనాలు చేస్తున్నట్లు డిఎస్‌పి పేర్కొన్నారు. నిందితులు యర్రంశెట్టి బాల విఘ్నేశ్వర (విజయవాడ- చిట్టినగర్), జనపాల ఫణీంద్ర కుమార్, (విజయవాడ-కష్ణలంక), గోత్రు సిద్ధూ, (విజయవాడ-లబ్బీపేట)అను అరెస్టు చేసినట్లు తెలిపారు. మరో నిందితుడు నీలపు మోహన్ పరారీలో ఉన్నాడని, వీరితోపాటు ఓమైనర్ బాలుడు కూడా ముఠాలో ఉన్నాడన్నారు. అరెస్టు చేసిన వారి వద్ద నుంచి 6 లక్షలు విలువచేసే 5 మోటార్ సైకిళుపది వేల రూపాయల నగదుసు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముఠాను అరెస్ట్ చేసిన ఎస్ఐ డి సందీప్‌తో పాటు, సిబ్బందిని డీఎస్పీ శ్రీనివాస్, సీఐ మురళీకష్ణలు అభినందించారు. అదనపు ఎస్ఐ తాతాచార్యులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

జెఇఇ మెయిన్స్‌లో కెబిఎన్ విద్యార్థి ప్రతిభ

జాతీయస్థాయిలో 13వ ర్యాంక్

ప్రజాశక్తి - వన్ టౌన్ : పటిష్టమైన ప్రణాళిక, లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదల ఉంటే విజయం సాధించడం చాలా తేలిక అని కె.బి.ఎన్. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ టి.శ్రీనివాసు అన్నారు. తమ కళాశాల విద్యార్థి బి.యశ్వంత్ సాయి 99.95 పర్సంటైల్ తో ఆల్ ఇండియా 13వ ర్యాంకు సాధించిన సందర్భంగా సోమవారం కళాశాలలో విజయోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసు మాట్లాడుతూ పేద కుటుంబం నుంచి వచ్చిన యశ్వంత్ కు తమ కళాశాల కమిటీ అన్నివిధాలుగా సహకారం అందించి, జెఇఇ కోర్సులో శిక్షణ ఇచ్చిందన్నారు. అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ యశ్వంత్ జాతీయస్థాయి ర్యాంకు సాధించడం తమ కళాశాలకు గర్వకారణంగా నిలిచిందన్నారు. కెబిఎన్ షైన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.నరేంద్ర మాట్లాడుతూ ఇంటర్ మొదటి ఏడాది నుంచి తమ కళాశాలలో జెఇఇ మీద ప్రత్యేక దష్టి కేటాయించి, అధునాతన పద్ధతుల ద్వారా శిక్షణ ఇస్తామన్నారు. విద్యార్థి అభిరుచిని గుర్తించి ప్రోత్సహించడంతో యశ్వంత్ విజయం సాధించినట్లు చెప్పారు. కమిటీ అధ్యక్షులు ఉసిరిక ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కలిగిన విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణ, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు హిందూ హై స్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, కమిటీ సభ్యులు జి.రామారావు, డి.సుజాత, ఎం.వి.కె.హరగోపాల్, ఎస్.కె.పి.వి.వి. హిందూ హైస్కూల్స్ కమిటీ అధ్యక్షుడు టి.శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

మహా శివరాత్రి క్రతువులు ప్రారంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ :

ఈ నెల 24 నుండి 28 వరకు ఇంద్రకీలాద్రిపై శ్రీ క్రోధి నామ సంవత్సర మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మొదటి రోజు సోమవారం పాంచాహ్నికదీక్షా పూర్వక క్రతువులు శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో ప్రారంభించారు. ఉదయం 9 గంటల నుండి శ్రీ గంగా, పార్వతీ సమేత మల్లేశ్వరస్వామి వార్ల ఉత్సవమూర్తులకు మంగళ స్నానాలు జరిపించి, ఆలయ అర్చకులు వధూవరులుగా అలంకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవ దేవేరిలకు దేవస్థానం నుండి అధికారులు పట్టు వస్త్రాలు సమర్పించారు. సాయంత్రం 4 గంటల నుండి పలు కార్యక్రమాలు నిర్వహించగా తీర్థ ప్రసాద వినియోగంతో మొదటి రోజు పూజా క్రతువులు ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచార్య వి.శివ ప్రసాదశర్మ, ప్రధాన అర్చకులు వై.మల్లేశ్వరశాస్త్రి, ఆలయ ఉప కార్యనిర్వహణాధికారి ఎం.రత్నరాజు, సహాయ కార్యనిర్వహణాధికారి ఎం.దుర్గారావు, వైదిక సిబ్బంది పాల్గొన్నారు.

సిలువగిరి మహోత్సవం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట :

నందిగామ మండలం పల్లగిరి గ్రామంలో పల్లగిరి గట్టులో పరిశుద్ధ సిలువగిరి పుణ్యక్షేత్ర మహోత్సవ వేడుకలో నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ప్రేమ, కరుణకు ప్రతిరూపం ఏసుక్రీస్తు అని శాంతి, క్షమాగుణానికి ప్రేరణ వారి బోధనలు, శత్రువుని కుడా ప్రేమించు, ప్రశ్చతాపానికి మించిన శిక్ష లేదని బోధించిన మహోన్నత వ్యక్తి ఏసు ప్రభు అని అన్నారు. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపిపి సంఘాల అధ్యక్షులు మార్కపుడి గాంధీ, రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, జిల్లా పంచాయతీరాజ్ అధ్యక్షులు కొమ్మినేని రవిశంకర్, ఎంపీటీసీ జిల్లేపల్లి రాము, గూమ్మడిదురు సర్పంచ్ నక్కా సుధాకర్, కన్నమాల శామ్యూల్, గొళ్ళమూడి సర్పంచ్ కటార్పు కృష్ణ, కట్ట మరియన్న, రామిరెడ్డిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు కిషోర్, వీరమాచినేని నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆప్కాస్ సిబ్బందిని ప్రైవేటుకు అప్పగించొద్దు

ప్రజాశక్తి- నందిగామ : ఆప్కాస్ ఉద్యోగులు కార్మికులను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించవద్దని సిఐటియు నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నందిగామ మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ ఆప్కాస్‌ను రద్దుచేసి పాత ప్రైవేటు ఏజెన్సీలకి సిబ్బందిని అప్పగించటానికి 6న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించడం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు వ్యతిరేకిస్తుందన్నారు. ఆప్కాస్ రద్దు చేస్తే కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆప్కాస్ రద్దు చేసి ప్రైవేట్ ఏజెన్సీలకు కార్మికులు అప్పగించే విధానం మానుకొని కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. టిడిపి కూటమి ప్రభుత్వ విధానాలతో కార్మికుల్లో భయాందోళన నెలకొందన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం 164 సీట్లతో అధికారంలోకి వచ్చిందని, గత ఎన్నికల్లో ఎక్కవ మంది టిడిపికి ఓట్లు అత్యధిక మంది కార్మికులు ఓట్లేసి గెలిపించారని, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను అప్కాస్ నుండి బయటకు తెచ్చి పర్మినెంట్ చేయడం మానేసి ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించాలని మంత్రివర్గ తీర్మానించి కార్మికుల గుండెల్లో దడ పుట్టిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నరేష్, సైదా, ప్రసాదు, సతీష్, బేబీ, రూత్తుమ్మ, మాణిక్యం కార్మికులు పాల్గొన్నారు.

నందిగామలో నిరసన తెలుపుతున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులు

సంసోనుకు న్యాయం చేయాలని ఏసిపి కార్యాలయం ముట్టడి

మైలవరం పోలీస్ స్టేషన్ ముట్టడించి నిరసన తెలుపుతున్న ఎంఎస్‌పి, ఎంఆర్పిఎస్ నాయకులు

ప్రజాశక్తి - మైలవరం : వడ్లమూడి సంసోను కుటుంబానికి న్యాయం చేయాలని, సంసోనుపై థర్డ్ డిగ్రీ ఉపయోగించిన పోలీసులను సస్పెండ్ చేయాలని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు పిలుపు మేరకు సోమవారం స్థానిక ఏసిపి కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా స్థానిక అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాల నుండి మైలవరం పోలీస్ స్టేషన్ వరకు చేరుకొని నినాదాలు చేశారు. సంసోనుపై థర్డ్ డిగ్రీ ఉపయోగించిన పోలీసు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని, నినాదాలు చేశారు. స్వాతంత్రం వచ్చి ఏళ్ళు గడుస్తున్న దళితుల పట్ల ఇంకా చిన్నచూపే చూస్తున్నారని అందుకు నిదర్శనం సంసోనుపై పోలీసులు థర్డ్ డిగ్రీ ఉపయోగించడమేనని అన్నారు. పలు దఫాలుగా పోలీసులు జరిపిన చర్చలు విఫలమయ్యాయి. మధ్యాహ్నం నుండి అర్ధరాత్రి వరకు పోలీస్ స్టేషన్ వద్ద నిరసన కొనసాగుతూనే ఉంది. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి రాష్ట్ర జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, సంసోను కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నాగార్జున స్కూల్లో ఫేర్‌వెల్ డే

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు నాగార్జున పాఠశాలలో ఫేర్వెల్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి నిర్వహించారు. తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు చెబుతూ వచ్చే పదవ తరగతి పరీక్షలలో మంచి మార్కు లు తీసుకురావాలని సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంసతిక కార్యక్రమాలతో అందరిని వినోదపరిచారు. నాగార్జున విద్యాసంస్థల కరస్పాండెంట్ వేమూరు. నాగేశ్వ రరావు విద్యార్థులకు పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడానికి ప్రతి విద్యార్థి కష్టపడ్డారని ఆ ఫలితం ఫలితాల్లో కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగార్జున విద్యాసంస్థల చైర్మ న్ డి.హనుమంతరావు, కళాశాల ప్రిన్సిపాల్ కె.శేషగిరిరావు, డైరెక్టర్ టి. సూరిబాబు, స్కూల్ ప్రిన్సిపాల్ కె.నరసింహారావు, వైస్ ప్రిన్సిపాల్ ఆర్. సురేష్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

500 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

ప్రజాశక్తి - విస్సన్నపేట :

మండలంలోని వేమిరెడ్డిపల్లి గ్రామ శివారులో సోమవారం నాటుసారా తయారీకి సిద్ధం చేసిన 500 లీటర్ల బెల్లం ఊట ఎక్సైజ్ శాఖ అధికారులు ధ్వంసం చేశారు. సోమవారం నిర్వహించిన ఈ దాడుల్లో ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

నేడు క్లాప్ మిత్రలకు శిక్షణ

ప్రజాశక్తి వత్సవాయి : పెనుగంచిప్రోలు ఎస్‌డబ్ల్యుపిసి షెడ్ వద్ద జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలం లోని పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీ రింగ్ అసిస్టెంట్స్, ప్రతి గ్రామ పంచాయతీకి ఇద్దరు చొప్పున క్లాప్ మిత్రలకు మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు ఎంపిడిఒ శ్రీను తెలిపారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి:వెలంపల్లి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక బ్రాహ్మణ వీధిలోని పశ్చిమ వైసిపి కార్యాలయంలో సోమవారం నాడు ఇటీవల నూతనంగా నియమితులైన వైసిపి పశ్చిమ నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు మాజీ మంత్రి, పశ్చిమ ఇన్చార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావుని కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వెల్లంపల్లి శ్రీనివాసరావు ఆయా అనుబంధ విభాగాల అధ్యక్షులను శాలువాతో సన్మానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారికి విజ్ఞప్తి చేశారు.

నేడు అన్న ప్రసాద వితరణ

ప్రజాశక్తి - వత్సవాయి : మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా బుధవారం మక్కపేట గ్రామంలో వేంచేసియున్న శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో ద్వాదశ జ్యోతిర్లింగాలకు పంచామృత అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. వీరేపల్లి సత్యావతి జ్ఞాపకార్థం వీరేపల్లి లక్ష్మీనారాయణరావు, శివరామకృష్ణ భక్త జన, అయ్యప్పస్వామి ట్రస్ట్ విరాళంతో అన్న ప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. విరాళాలు ఇవ్వాలనుకునేవారు ఫోన్‌పే, గూగుల్‌పే, ట్రస్ట్ అకౌంట్ ద్వారా పంపవచ్చని తెలిపారు. అయ్యప్పస్వామి ట్రస్ట్, మక్కపేట వీరేపల్లి లక్ష్మీనారాయణరావు రూ.50వేలు, శారదా హైస్కూల్ తరపున బొల్లా రామారావు, సునీత దంపతులు రూ.15,116, మల్లెల రమేష్ రూ.5,116 కనపర్తి పాపారావు రూ.1,116, వీరేపల్లి రామకష్ణారావు, విజయలక్ష్మి దంపతులు రూ.1,116 లు విరాళమిచ్చారు.

రైతు విశిష్ట సంఖ్య నమోదు పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని అనుమంచిపల్లి గ్రామంలో సోమవారం రైతు విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయకుమారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా రైతు విశిష్ట సంఖ్య (ఫార్మర్ హిస్టరీ) తప్పకుండా నమోదు చేయించుకోవాలని తద్వారా ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలు, పిఎం కిసాన్, పంట నష్టపరిహారం, పంటల భీమా వంటి పథకాలకు అర్హత పొందవచ్చని తెలిపారు. జగ్గయ్యపేట ఏడిఏ భవాని, ఏవో వరలక్ష్మి, ఏఈఓ శ్రీకాంత్ పాల్గొన్నారు.

పైపులైన్ పనులు అడ్డగింత

ప్రజాశక్తి - వీరులపాడు :

వీరులపాడు మండలం నందులూరులో వైరా కట్టలేరు నుండి అక్రమ పైప్‌లైన్ ఏర్పాటును రైతులు అడ్డుకున్నారు. కంచికచర్ల మండలం గండేపల్లి గ్రామంలో ఉన్న సెంటినీ ప్రైవేట్ లిమిటెడ్ లిక్కర్ తయారీ పరిశ్రమ ఉంది. పరిశ్రమకు కావాల్సిన నీటిని తరలించేందుకు ప్రభుత్వ అనుమతులు లేకుండా వీరులపాడు మండలంలోని నందలూరు గ్రామంలో వైరా కట్టలేరు ద్వారా నీటిని తరలించే ప్రయత్నం కంపెనీ యాజమాన్యం ప్రయత్నించింది. దీంతో గ్రామానికి చెందిన రైతులు అడ్డుకొని కంపెనీ యాజమాన్యాన్ని నిలదీశారు. నందలూరు తాటిగుమ్మి జమ్మవరం గ్రామాలకు తాగునీరు అందించే స్కీం సమీపంలోనే పైపులైన్‌తో పాటు మోటార్లు బిగించే ప్రయత్నం చేస్తుండగా ఒకసారి రైతులు గుమ్మ గుడి వారి ప్రయత్నాన్ని వెంటనే నిలిపేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఇక్కడి నుండి కంపెనీకి కావాల్సిన నీరు తరలించే ప్రయత్నం చేస్తే సమీప గ్రామాలకు తాగునీరు అందే పరిస్థితి ఉండదని అన్నారు. భారీ పైపులైన్ ద్వారా నీటిని తరలించడం వల్ల వైరాగట్లతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో భూగర్భ జలాలు తగ్గి తాగునీరా అందే పరిస్థితి ఉండదని రైతులు వాపోతున్నారు. వెంటనే కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకొని రైతులకు తాగునీరు, సాగునీరు కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పనులను అడ్డుకున్న రైతులు

ఎఎన్‌ఎం అక్రమ సస్పెన్షన్‌ను రద్దు చేసి విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎన్‌టిఆర్ జిల్లా ఎ.కొండూరు కెజిబివి ఎఎన్‌ఎం కె.మమత అక్రమ సస్పెన్షన్‌ను రద్దు చేసి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఏపీ స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జెఎసి రాష్ట్ర చైర్మన్ బి.కాంతారావు నాని డిమాండ్ చేశారు. ఈ అక్రమ సస్పెన్షన్‌ను తీవ్రంగా ఖండించారు. సస్పెన్షన్ ఉత్తర్వుల్లో అగ్రిమెంట్ బాండు ఉల్లంఘించారని పేర్కొన్నప్పటికీ, అసలు కారణం ఏమిటో స్పష్టత ఇవ్వకుండా చర్యలు తీసుకోవడం అన్యాయమని పేర్కొన్నారు. సస్పెండ్ చేసే ముందు విచారణ జరిపి, సబంధిత విధి ప్రక్రియలు పాటించాల్సి ఉందని, అయితే ఈ ప్రాథమిక నిబంధనలు ఖచ్చితంగా పాటించకుండా అక్రమంగా సస్పెన్షన్ చేయడం అనుచితమని పేర్కొన్నారు. ఆమె స్థానంలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి మరీ మరొకరిని రూ.15 వేల గౌరవ వేతనంతో నియమించడం అనేక అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉద్దేశపూర్వకంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అనుమానం కలుగుతోందని పేర్కొన్నారు. అందువల్ల మమత సస్పెన్షన్‌ను తక్షణమే రద్దు చేసి ఆమెను విధుల్లోకి తిరిగి తీసుకోవాలని, ఏ ప్రామాణిక ప్రొసీజర్ పాటించకుండా అక్రమంగా తీసుకున్న ఈ నిర్ణయంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, ఎన్నికల కోడ్ ఉల్లంఘించి కొత్తగా నియామకం జరిపిన అంశంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కాంతారావు నాని డిమాండ్ చేశ్వారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని మమతకు న్యాయం చేయాలని కోరారు.

శివరాత్రికి ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మహాశివరాత్రి సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ కృష్ణాజిల్లాలో ప్రసిద్ధ శైవ క్షేత్రాలైన పెద్దకళ్ళేపల్లి, ఐలూరు, సంగమేశ్వరం మొదలకు ప్రసిద్ధ శైవ క్షేత్రాలలో పుణ్యస్నానాలు ఆచరించే భక్తుల సౌకర్యార్థం బుధవారం తెల్లవారుజామున నాలుగు గంటల నుండి సుమారు 90 ప్రత్యేక బస్సులు సాధారణ ఛార్జీలతో ఏర్పాటు చేసినట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి ఏ వాణిశ్రీ వక ప్రకటన లో తెలిపారు. ఉయ్యూరు నుండి ఐలూరు వెళ్ళుటకు 25 ప్రత్యేక బస్సులు (వయా వీరంకిలాకు, దేవరపల్లి మరియు పామర్రు మీదుగా), మచిలీపట్నం నుండి పెదకళ్ళేపల్లి వెళ్లుటకు 40 ప్రత్యేక బస్సులు, మచిలీపట్నం నుండి పామర్రు మీదుగా ఐలూరు వెళ్ళుటకు 15 ప్రత్యేక బస్సులు, అదేవిధంగా అవనిగడ్డ, చల్లపల్లి నుండి పెదకళ్ళేపల్లి వెళ్ళుటకు 10 ప్రత్యేక బస్సులు, అవనిగడ్డ నుంచి సంగమేశ్వరం వెళ్ళుటకు 3 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామన్నారు. ప్రయాణికుల రద్దీని బట్టి అదనపు బస్సులు కూడా శివరాత్రి పండుగ రోజున నడుపుతామన్నారు.

వెంకటాపురంలో దిలీప్ ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి-మోపిదేవి : మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వివిధ రోగుల ప్రయోజనార్థం దిలీప్ ల్యాబ్ ప్రారంభినట్లు నిర్వాహకులు నలకుర్తి దిలీప్ తెలిపారు. సోమవారం వెంకటాపురం ప్రధాన సెంటర్లో గ్రామ మాజీ సర్పంచ్ అబ్బూరి నాంచారయ్య నలకుర్తి కృష్ణ తదితర పెద్దలు చేతుల మీదగా ల్యాబ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా దిలీప్ మాట్లాడుతూ వెంకటాపురం ప్రజలు ఏదైనా అవసరమైతే పరీక్షల కోసం రిపోర్టుల కోసం ఇటు చల్లపల్లి గాని అటు అవనిగడ్డ గాని వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి ప్రజల సౌకర్యార్థం ల్యాబ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సత్యనారాయణ జీవితం ఆదర్శం

- సంతాప సభలో ఏపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు

సంతాప సభలో మాట్లాడుతున్న ఎం.హరిబాబు

ప్రజాశక్తి - మోపిదేవి : జీవితాంతం కమ్యూనిస్టు సిద్ధాంతాలకు కట్టుబడిన నేతలు నీతి నిజాయితీకి కట్టుబడి ఉంటారనే దానికి నిలువెత్తు నిదర్శం యార్లగడ్డ సత్యనారాయణ అని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు అన్నారు. సిపిఎం ఉద్యమాల్లో పాల్గొని ఇటీవల మరణించిన యార్లగడ్డ సత్యనారాయణ సంతాప సభ సోమవారం ఆయన స్వగ్రామమైన కృష్ణాజిల్లా మోపిదేవి మండలం రావి వారిపాలెం జరిగింది. ఈ సభలో హరిబాబు మాట్లాడుతూ ఎంతోమంది కమ్యూనిస్టు పార్టీ పునాదిగా రాజకీయాల్లో ఓనమాలు నేర్చుకుని నేడు స్వార్ధ చింతన, అవకాశవాద రాజకీయాల పట్ల ఆకర్షితులయ్యారని, కానీ సత్యనారాయణ నీతీ నిజాయితీతో జీవించారని కొనియాడారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. చల్లపల్లి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు యార్లగడ్డ సోమశేఖర ప్రసాద్ (లంకబాబు) మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమాల్లో సత్యనారాయణ చురుగ్గా పాల్గొంటూనే, అందరితోనూ సన్నిహితంగా, ఆత్మీయంగా ఉండేవారని గుర్తుచేశారు. ఎపి కౌలు రైతు సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు మాట్లాడుతూ తరాలు మారుతున్న కొద్దీ నేటి రాజకీయ నాయకుల్లో విలువలు నశించిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యార్లగడ్డ సత్యనారాయణ ఏ చిన్న ఉద్యమం జరిగినా సైకిల్‌పైనే ఎంత దూరమైనా వెళ్లే వారిని గుర్తుచేశారు. గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాకా రామచంద్రరావు మాట్లాడుతూ సత్యనారాయణ ఏరోజైనా ప్రజాశక్తిగానీ, మార్క్సిస్టుగానీ రాకపోతే వెంటనే అడిగేవారని అన్నారు. వీటి పట్ల శ్రద్ధను దష్టిలో పెట్టుకుని ఎప్పుడు ఆయనకు ప్రజాశక్తి, మార్క్సిస్టు పత్రికలు ఆగకుండా చూసేవారమని తెలిపారు. సిఐటియు మండల కార్యదర్శి సిరివెళ్ల రాజశేఖర్ మాట్లాడుతూ యార్లగడ్డ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుంటామన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా ముందుండేవారని అన్నారు. సత్యనారాయణ కుమార్తె కళ్యాణి మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకాలు కలకాలం గుర్తుంటాయన్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండలంలోని కొమ్మారెడ్డి పాఠశాలలో నైతిక విలువలు, చట్టాల పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి ఎస్ఐ గణేష్ కుమార్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు నైతిక విలువలు, చట్టాల పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా పెరిగిన టెక్నాలజీని మంచి కోసమే మాత్రమే ఉపయోగిం చాలన్నారు. మొబైల్ ఫోన్తోనే గంటలు, గంటలు గడుపుతూ బానిసలుగా తయారవుతున్నారని, మొబైల్ ఫోన్ ను అవసరం కోసం మాత్రమే ఉపయోగిం చాలన్నారు. మైనరు విద్యార్థులు లైంగిక వేధింపులకు గురైనప్పుడు అమలుచేసే పోక్సో చట్టాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్, స్కూల్ సెక్రెటరీ కరెస్పాండెంట్ కె.యస్.వి.జి. శోభ, స్కూల్ హెచ్ఎం ఎన్. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

2న 'పిల్లల్లో అసమానతల తొలగింపు'పై బాలల పార్లమెంట్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్: నగరంలోని పటమట ఎన్ఎస్ఎం సెయింట్ మాథ్యూస్ పబ్లిక్ స్కూల్‌లో మార్చి 2వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు 'బాలల్లో అసమానతల తొలగింపు" అన్న అంశంపై నగర స్థాయిలో బాలల పార్లమెంట్ నిర్వహించనున్నట్లు మోన్ట్‌ఫోర్ట్ సోషల్ ఇనిస్టిట్యూట్ (ఎంఎస్ఐ- సెంటర్ ఫర్ హ్యూమన్ రైట్స్ అండ్ సస్టయినబుల్ డవలప్‌మెంట్ ఎడ్యుకేషన్) సిపి ఫీల్డ్ కో ఆర్డినేటర్లు అంజన టిర్కే, జ్యోత్స్న రాణి, సిటీ కో ఆర్డినేటర్ లోలిత టొప్పొ తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఎంఎస్ఐ 211 గ్రూపులతో 42 మురికివాడల్లో పనిచేస్తూ నగర బాలల పార్లమెంటులో చురుగ్గా పాల్గొం టోంద న్నారు. విజయవాడలో 10 కేంద్రాలు కలిగిన తమ సంస్థ ఎపి గహ కార్మికుల సమాఖ్య, నగర బాలల పార్లమెంట్లో చురుగ్గా పాల్గొంటోందని తెలిపారు. పిల్లలను చురుకైన పౌరులుగా, నాయకులుగా తీర్చిదిద్దడానికి, సాధికారత సాధనకు కృషి చేస్తోందన్నారు. ఈకార్యక్రమం మరింత సమ్మిళితమైన, సమానమైన సమాజాన్ని సష్టించడానికి, వివిధ మార్గాలను చర్చించడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ పార్లమెంటేరియన్లు, సామాజిక, ఆర్థిక, విద్యా అసమానతలకు సంబంధించిన అంశాలపై చర్చిస్తారని తెలిపారు. వారి దక్పథాలను పంచుకుంటారని పేర్కొన్నారు. ఆచరణీయ పరిష్కారాలను ప్రతిపాదించి ఎస్‌డిజి-10పై తమ అభిప్రాయాలను వెల్లడిస్తారని తెలిపారు. నగర బాలల పార్లమెంటు ప్రధాన మంత్రి కె. శ్వేత బాలల పార్లమెంటు గురించి మాట్లాడతారని, సామాజిక బాధ్యతాయుతమైన వ్యక్తులుగా తనను ఎలా ప్రేరేపించిందో, ఎలా సహాయపడిందో వివరిస్తారని తెలిపారు. చేరిక, గౌరవం, దయను ప్రోత్సహించే విధానాలను రూపొందిద్దామన్నారు. ప్రతి బిడ్డను సమానంగా చూసుకోవడానికి పాఠశాలలను స్వాగతించాలని, ప్రోత్సహించాలని ఆకాంక్షించారు. పిల్లలను సమానంగా గౌరవించకపోవడం, ఆధునిక, పేదల మధ్య సంపద అంతరాన్ని తగ్గించడం, సామాజిక వివక్షను తొలగించడం, సమ్మిళిత పాలన, ప్రాతినిధ్యం వంటివి వారి ప్రాంతాల్లో జరుగుతున్న సమస్యలను ఎత్తిచూపుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఐ ఎస్‌సిపిసిఆర్ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

నేటి నుంచి మద్యం దుకాణాలు మూసివేత

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఈనెల 27వ తేదీన ఉమ్మడి కష్ణా, గుంటూరు జిల్లాల్లో జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా పరిధిలో అన్ని మద్యం దుకాణాలను 48 గంటలపాటు మూసి వుంచే విధంగా ఆంధ్రప్రదేశ్ ఛీఫ్ ఎలక్ట్రోరల్ అధికారి ఉత్తర్వులు జారీచేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డీ కే బాలాజీ ఉత్తర్వులు జారీచేశారు. జిల్లా పరిధిలో మద్యం దుకాణాలను, బార్లను ఈనెల 25వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి 27వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు డ్రై డేగా పాటించి తప్పనిసరిగా మద్యం దుకాణాలను మూసిఉంచాలని, ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేసేందుకు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ డీకే బాలాజీ ఆ ప్రకటనలో తెలిపారు.

సాయి శ్రీవల్లిని అభినందిస్తున్న శ్రీవిశ్వశాంతి విద్యాసంస్థల అధినేత ఎం సుబ్రమణ్యేశ్వరరావు

కరాటేలో సాయిశ్రీవల్లికి బంగారు పతకం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఆల్ ఇండియా కరాటే- డు ఛాంపియన్ షిప్ 2025 పోటీల్లో శ్రీవిశ్వశాంతి ఇంగ్లీష్మీడి యం స్కూల్ 8వ తరగతి విద్యార్థిని జంపాన సాయి శ్రీవల్లి బంగారు పతకం కైవసం చేసుకుంది. చిలకలూరిపేటలో డబ్ల్యుఎల్ కెఎఫ్ఎస్ కరాటే డు అసోసియేషన్ ఏపి ఆధ్వర్యాన జవహరలాల్ నెహ్రూమెమోరియల్ ఆన్ఇండియా కరా టే- డు చాంపియన్ షిప్ పోటీల్లో 14 సంవత్సరాల లోపు 45-50 కేజీల విభాగంలో శ్రీవల్లి బంగారు పతకం సాధించింది. కరాటే అకాడమీ కోచ్ శ్రీనివాస్ పర్యవేక్షణలో శిక్షణపొందిన శ్రీవల్లి విజేతగా నిలిచి పతకం, ప్రశంసా పత్రాలు అందుకుంది. గతంలో కరాటే టై క్వాండో పతకా లు గెలుచుకున్న శ్రీవల్లి ప్రస్తుతం కరాటే డు చాంపియన్ షిప్లో బంగారు పతకం సాధించడం పట్ల సోమవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శ్రీవిశ్వశాంతి విద్యాసంస్థల అధినేత మాదాల సుబ్రమణ్యేశ్వరరావు, జేడీ ఫౌండేషన్ ప్ర తినిధి అనగాని రామ్ ప్రసాద్ పాటు పలువురు అభినందించారు.

రాష్ట్ర స్థాయి పారా ఫెన్సింగ్‌లో స్ఫూర్తికి బంగారు పతకం

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్ర స్థాయి పారా ఫెన్సింగ్ (దివ్యాంగుల కత్తి సాము)లో స్ఫూర్తి పసిడి పతకం కైవసం చేసుకుందని ఫెన్సింగ్ శిక్షకులు, గన్నవరం వ్యాయామ విద్య సహాయకులు ధనియాల నాగరాజు సోమవారం పత్రికలకు తెలి పారు. గన్నవరం హైస్కూల్ ప్లస్ లో ప్రధమ సంవత్సరం ఇంటర్ చదువుతున్న ఆమె ఆదివారం నంద్యాల క్రీడాప్రాధికార సంస్థలో జరిగిన రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకు హాజరై క్రీడా నైపుణ్యం ప్రదర్శించడంతో ఫెన్సింగ్ క్రీడాశంలో పసిడి పతకం ఛేజిక్కించుకున్నట్లు నాగరాజు తెలిపారు. చెన్నైలో త్వరలో జరుగబోయే జాతీయస్థాయి పోటీలకు స్ఫూర్తి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. స్ఫూర్తి బంగారు పతకం సాధించి, జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైనందుకు స్ఫూర్తిని ఆమెకు అతి తక్కువ సమయం లోనే శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన వ్యాయామ విద్య సహాయకులు నాగరాజు ను హై స్కూల్ ప్లస్ ప్రిన్సిపాల్ జి.వి రవి బాబు, కళాశాల, పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యయేతర సిబ్బంది అభినందించారు. స్ఫూర్తి భవిష్యత్ క్రీడా రంగంలో మరింత రాణించాలని వారు ఆశీర్వదించారు. కాగా గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల లో పని చేస్తున్న కొండలరావు (గణిత ఉపాధ్యాయులు) కుమార్తె స్ఫూర్తి కావడం విశేషం.

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

విజేతలకు అభినందన

ప్రజాశక్తి - గంపలగూడెం : విద్యార్థి దశలో కష్టపడితేనే మంచి ఫలితాలు వచ్చి, విద్యార్థుల భవిష్యత్తుకు బాటలుగా మారుతాయని గంపలగూడెం మండల విద్యాశాఖ అధికారులు శ్యాంసుందర్, పివిడిఎల్ నరసింహారావు తెలిపారు. ఇటీవల తిరువూరులో జరిగిన బాలోత్సవ కార్యక్రమాల భాగంగా, వినగడప ఎంపియుపి పాఠశాల విద్యార్థులు, పాల్గొని పలు విభాగాల్లో విజేతలుగా నిలిచారు. సోమవారం ఉదయం పాఠశాల హెచ్‌ఎం రవి కిరణ్ విజేతలకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన అధికారులు మాట్లాడుతూ ప్రతిరోజు ప్రతి సబ్జెక్టులోనూ ఒక మాటను నేర్చుకొని అది తల్లిదండ్రులకు తెలియజేస్తే అంతులేని ఆనందం దొరుకుతుందని చెప్పారు. అలా నిత్యం చేస్తే భవిష్యత్తులో మంచి ఫలితాలు వస్తాయని విద్యార్థులను అభినందించి, ప్రోత్సహించారు. ఉపాధ్యాయులను గౌరవించడం, చెప్పిన పని చేయడం విద్యార్థికి అత్యంత మేలుకరమన్నారు. అనంతరం ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది ఎంఇఒలను సత్కరించి, అభినందించారు.

జడ్‌పి స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - తిరువూరు : శ్రీహిణి ఇంజనీరింగ్ కాలేజీలో ఈనెల 22న జరిగిన తిరువూరు బాలోత్సవం పిల్లల పండుగలో స్థానిక జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారని ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు నరేంద్ర పేర్కొన్నారు. సోమవారం పాఠశాల ఆవరణలో విజేతలను ఆయనతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. ఎనిమిది ఈవెంట్స్‌లో రాణించి బహుమతులు సాధించటం అభినందనీయమని పేర్కొన్నారు. స్పెల్ బీ, వ్యాసరచన, క్లాసికల్ డాన్స్, ఏకపాత్రా భినయం, కోలాటం, తెలుగులో మాట్లాడటం, కోలాటం, బెస్ట్ ఫ్రం వేస్ట్ వంటి అంశాలలో తమ విద్యార్థినులు విజేతలుగా నిలిచారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుండి వాహనాల మళ్లింపు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని ముక్త్యాలలో మహాశివరాత్రి సందర్భంగా ఈ నెల 25 నుండి 27 వరకు ఉన్న సందర్భంగా భక్తుల సౌకర్యార్థంపై వాహనాలను మళ్లించినట్లు చిల్లకల్లు సబ్ ఇన్‌స్పెక్టర్ టి.సూర్య శ్రీనివాస్ తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా జరుగు ప్రదేశం అయినా ముక్త్యాలలో వాహనాల మళ్లిస్తున్నట్లు తెలిపారు. 25వ తేదీ తెల్లవారుజాము నుండి ఆంక్షలు అమలు కానున్నాయన్నారు. జగ్గయ్యపేట నుంచి హైవేపై మళ్లింపు దొండపాడు - వెళ్లవలసిన వాహనాలు జగ్గయ్యపేట వైపు వెళ్లి అక్కడినుంచి హైవేపై రామాపురం క్రాస్‌రోడ్ నుంచి వాహనాలను పంపనున్నట్లు తెలిపారు.

సిపిఆర్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

సిపిఆర్‌పై కార్మికులకు అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఇఎస్‌ఐసి 74వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా విజయవాడ గుణదలలోని ఇఎస్ఐ ఆస్పత్రి, ప్రభుత్వాస్పత్రి వైద్యుల సంయుక్త ఆధ్వర్యాన సోమవారం కార్డియో పల్మనరీ రిసెస్టేషన్ (సిపిఆర్)పై అవగాహన కల్పించారు. నగరంలోని ఢిల్లీ పబ్లిక్‌స్కూల్ 200 మంది డిపిఎస్ కార్మికులకు దీనిపై అవగాహన తరగతులు నిర్వహించారు. ఎస్‌ఎంసి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సుమన్, పీజీలు సిపిఆర్ ఎలా చేయాలో డెమో ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇఎస్ఐ హాస్పిటల్ సిఎస్ ఆర్ఎంఒ డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్, డాక్టర్ ఆర్‌వి.సుబ్బారెడ్డి, డాక్టర్ చిరంజీవి పాల్గొన్నారు.

వెల్వడం బాల కోటేశ్వర స్వామి దేవాలయం ముస్తాబు

ప్రజాశక్తి - మైలవరం : మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని మండలంలోని వెల్వడం గ్రామంలో ఉన్న బాల కోటేశ్వర స్వామి దేవాలయం నూతన సొబగులు దిద్దుకుంది. ఈ నెల 26 నుండి మూడు రోజుల పాటు జరిగే తిరుణాళ్లకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయానికి ఎంతో

ఘనమైన వైభవం ఉంది. సుమారు 150 సంవత్సరాల క్రితం నాటి గ్రామ పెద్ద దివంగత యరమల కృష్ణారెడ్డికి శ్రీ బాల కోటేశ్వర స్వామి కలలో దర్శనమిచ్చి చెప్పిన చోట తన ఆలయాన్ని నిర్మించాల్సిందిగా వాక్కు ఇవ్వడంతో 1.5 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఆలయాన్ని నిర్మించినట్లు గ్రామ పెద్దలు చెబుతున్నారు. కృష్ణారెడ్డి తదనంతరం ఆయన వంశీకులు నేటి వరకు ఇక్కడ తిరునాళ్ళు నిర్వహించడం ఆనవాయితీగా మారింది.

విద్యుత్ దీపాలతో అలంకరణ

ఆలయానికి రంగులు వేయించి విద్యుత్ దీపాలంకరణ చేశారు. యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా రోడ్లు, విద్యుత్, తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నారు. కోనేటి వద్ద మహిళలు స్నానాలు ఆచరించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : భవన, ఇతర నిర్మాణరంగ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని సిపిఐ, ఎఐటియుసి నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు సోమవారం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేపట్టారు. అనంతరం తహశీల్దార్ మనోహర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాలు చేపట్టిన ఎన్నో దశాబ్దాల పోరాటాల ఫలితంగా ఏర్పాటుచేసిన భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును గత ప్రభుత్వం చేపట్టిన తప్పుడు విధానాల వల్ల నిర్వీర్యం అయిందని దుయ్యబట్టారు. భవన, ఇతర నిర్మాణ రంగాల్లో పని చేస్తున్న కార్మికులకు, వారి కుటుంబాలకు న్యాయం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కార్మిక

ధర్నాలో పాల్గొన్న కార్మికులు, యూనియన్ నాయకులు

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ, పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నీలకంఠం శివప్రసాద్, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సిలువగిరి మహోత్సవం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : నందిగామ మండలం పల్లగిరి గ్రామంలో పల్లగిరి గట్టులో పరిశుద్ధ సిలువగిరి పుణ్యక్షేత్ర మహోత్సవ వేడుకలో నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ప్రేమ, కరుణకు ప్రతిరూపం ఏసుక్రీస్తు అని శాంతి, క్షమాగుణానికి ప్రేరణ వారి బోధనలు, శత్రువుని కూడా ప్రేమించు, ప్రశ్నతాపానికి మించిన శిక్ష లేదని బోధించిన మహోన్నత వ్యక్తి ఏసు ప్రభు అని అన్నారు. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపిపి సంఘాల అధ్యక్షులు మార్కపూడి గాంధీ, రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, జిల్లా పంచాయతీరాజ్ అధ్యక్షులు కొమ్మినేని రవిశంకర్, ఎంపీటీసీ జిల్లేపల్లి రాము, గూమ్మడిదురు సర్పంచ్ నక్కా సుధాకర్, కన్నమాల శామ్యూల్, గొళ్ళమూడి సర్పంచ్ కటూరు కృష్ణ, కట్ట మరియన్న, రామిరెడ్డిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు కిషోర్, వీరమాచినేని నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి

ప్రజాశక్తి - తిరువూరు : ఈ నెల 27వ తేదీన జరగనున్న ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీచేస్తున్న కె.ఎస్.లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యంత మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాసరావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు, మున్సిపల్ కార్మికుల సమస్యలపై, రైతుల, కార్మికుల కర్షకుల సమస్యల పైననే కాకుండా మణిపూర్ మారణ హోమంపై సెమినార్లు పెట్టి చైతన్య పరిచిన ఒక గొప్ప విద్యావంతుడు లక్ష్మణరావు అని కొనియాడారు. రాజకీయాల కతీతంగా లక్ష్మణరావుకు మొదట ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పిడిఎఫ్ అభ్యర్థి కె.ఎస్ లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అఖిలభారత న్యాయవాదుల సంఘం జిల్లా నాయకులు మేకల నాగేంద్ర ప్రసాద్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు సోమవారం తిరువూరు పట్టణంలోని మెయిన్ రోడ్డులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి షాపుకు వెళ్లి లక్ష్మణరావు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతున్న లక్ష్మణరావు గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కడిమి పాపారావు, పాకాల రామకృష్ణ, బి.వెంకటేశ్వరరావు సప్పిడి సురేష్, ఎం.చింతయ్య, రవి పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** ఉమ్మడి కృష్ణా - గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కెఎస్

తిరువూరులో ప్రచారం చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

జగ్గయ్యపేటలో ప్రచారం చేస్తున్న దృశ్యం

లక్ష్మణరావుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ పట్టణంలోని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటర్లకు కరపత్రాలు పంచుతూ ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కోటా రవికుమార్, దంతాల నరేంద్ర, వి వి రాంప్రసాద్, జె వెంకటరావు, కాకనబోయిన వెంకటేశ్వరరావు, కోట కష్ణ దంతాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం, కొండపల్లిలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో కృష్ణ గుంటూరు పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావుకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ పశ్చిమగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వర్లు విస్తృత ప్రచారం చేశారు. ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులతో ముఖాముఖిగా మాట్లాడారు. పిడిఎఫ్ అభ్యర్థిని

ఇబ్రహీంపట్నంలో ప్రచారం...

గెలిపించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. గ్రాడ్యుయేట్ నిరుద్యోగ యువత కార్మిక శ్రామిక కర్షక రంగాల్లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి అండగా ఉంటారని తెలిపారు. ఎమ్మెల్సీతో పాటు ఉపాధ్యాయులు ఎం.మహేష్ ప్రచారంలో పాల్గొన్నారు.

ప్లాస్టిక్ అనర్థాలపై విద్యార్థుల ప్రదర్శన

ప్రజాశక్తి-ఉంగుటూరు : విద్యార్థులు చదువుతోపాటు సమాజ సేవ, సమాజ శ్రేయస్సుకి ప్రజలను చైతన్యం చేయడం ఎంతో ప్రాముఖ్యం అని ఉషా రామా ఇంజనీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి హరిబాబు అన్నారు. మండలం లోని తేలప్రోలు ఉషా రామా ఇంజనీరింగ్ కాలేజీ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వ్యర్థాలను నిర్మూలించాలని, ప్లాస్టిక్ వాడటం వల్ల జరిగే అనర్థాలను ప్రజల కు తెలియజేసేందుకు సోమవారం చిరివాడ గ్రామంలో విద్యార్థినివిద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ ప్రపంచం మొత్తం ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండి పోయిందని దాని వల్ల పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని, ఈ భూమి మీద జీవించే ప్రతి జీవరాశిని ప్లాస్టిక్ దెబ్బతీస్తుందన్నారు. తాగుసాగు నీరుతో పాటు పంటలు పండే వ్యవసాయానికి ప్రమాదం వాటిల్లుతుందని, అందుకే ప్లాస్టిక్ వినియోగం నివారించేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిరివాడ సర్పంచ్ వి అశోక్ పాల్గొని మాట్లాడుతూ ఉషా రామా విద్యార్థులు చదువు తో పాటు సమాజ శ్రేయస్సుకి ప్రజలను చైతన్యం చేయడం అభినందనీయం అని అన్నారు.

తడి, పొడి చెత్తపై అవగాహన

ప్రజాశక్తి-పమిడిముక్కల : తడి,పొడి చెత్తను వేర్వేరుగా ప్లాస్టిక్ డబ్బాల్లో వేయాలని పమిడిముక్కల పంచాయతీ కార్యదర్శి ఎస్ రమేష్ అన్నారు. సోమవారం పమిడిముక్కల మండలంలోని పలు గ్రామాల సచివాలయ సిబ్బంది గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి వెళ్లి తడి, పొడిపై అవగాహన కల్పించారు.ఇంట్లో నుంచి వచ్చిన తడి,పొడి చెత్తను పారిశుధ్య కార్మికులు తీసుకువెళ్తారని, అందరూ పరిశుభ్రత పాటించాలని అన్నారు. చెత్త నుండి సంపద కేంద్రాలను అభివద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పిటిడి ఉద్యోగుల దీక్ష విరమణ

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు ఆర్టీసీ డిపో పరిధిలో కేంద్రకార్యాలయ సర్కులర్కు వ్యతిరేకంగా జరిగిన చార్ట్ కౌన్సిలింగ్ ప్రక్రియ నిలుపుదల చేస్తూ జిల్లా ప్రజా రవాణా అధికారి ఆదేశాలి వ్వడంతో స్థానిక బస్ స్టాండ్ ఆవరణలో ఎన్ఎంయూఐ ఆధ్వర్యంలో పీటీడీ ఉద్యోగులు పదిరోజులుగా చేస్తున్న రిలేదీక్ష సోమవారం విరమించారు. నిబంధనలకు విరుద్ధంగా చార్టో కీలలో అవకతవకలు ఉన్నవని, సరిచేయాలని డిపోలో 60మంది సిబ్బంది వ్యతిరేకించి, చార్ట్ కౌన్సిలింగ్ ప్రక్రియలో పాల్గొనలేక పోయినందున వారి సీనియారిటీ పరిగణలోకి తీసుకుని అసంపూర్ణంగా జరిపిన చార్జ్ కౌన్సిలింగ్ ప్రక్రియ నిలుపు చేస్తున్నామని, దీనిపై విచారణకు

ఆదేశిస్తున్నామని, తదుపరి ఎండీ ఉత్తర్వులు అనుస రించి సర్కులర్ ప్రకారం నిర్ణయం తీసుకుంటామని నోటీసు బోర్డులో ఉంచడంతో దీక్ష తాత్కాలికంగా నిలిపి విరామం ప్రకటిస్తున్నట్లు డిపో కార్యదర్శి పి మురళీకష్ణ తెలి పారు.

వసతి గృహాలకు స్టేషనరీ సరఫరా

ప్రజాశక్తి-అవని గడ్డ : అవనిగడ్డ సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు విద్యార్థుల కోసం పది రకాల స్టేషనరీ సరఫరా చేసినట్లు బాలికల వసతి గహం హెచ్ డబ్ల్యు ఓ ఆర్ అనురాధ తెలిపారు. ఆదివారం విద్యార్థులకు వీటిని అందజేస్తూ విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ ద్వారా విద్యార్థులకు బ్రౌన్ షీట్స్, జామెంట్రీ బాక్సులు, పెన్నులు, పెన్సిల్లు, గ్రాఫ్ బుక్స్, మ్యాప్, స్కెచ్ పెన్లు, స్కేలు పంపిణీ చేశామన్నారు.

విద్యార్థినులకు స్టేషనరీ అందజేస్తున్న అనురాధ

ఏర్పాట్లు పరిశీలిస్తున్న అధికారులు

ఐలూరులో శివరాత్రి ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : ఈ నెల 26వ తేదీన జరగనున్న శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని దక్షిణ కాశీగా వెలుగొందుతున్న ఐలూరు గ్రామంలో అధికారులు ముమ్మరంగా భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంపీడీవో రవికాంత్, ఈవోపిఆర్డి వెంకటేశ్వరమ్మ, పమిడిముక్కల సిఐ వై. చిట్టిబాబు, కార్యదర్శి వెంకటేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఇ సుబ్బారావు, ఆలయ ఈవో శివగోపాలలో నేతత్వంలో భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జల స్నానాలు చేసేందుకు నాలుగు మోటర్ బోర్డులను ఏర్పాటు చేశారు. దేవాలయ ప్రాంగణం చుట్టూ బార్కెట్లు నిర్మించారు. గ్రామంలోనే పురవీధుల వెంట పారిశుధ్యం తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండల పరిధిలోని దక్షిణకాశీగా పేరుగాంచిన పెదకళ్లెపల్లి గ్రామంలో స్వయంభువుగా కొలువుతీరిన శ్రీ దుర్గానాగేశ్వర స్వామి వార్ల వార్షిక బ్రహ్మోత్సవాలు (మహాశివరాత్రి ఉత్సవాలు) ఘనంగా ప్రారంభమయ్యాయి. సోమవారం స్వామి వారిని పెండ్లి కుమారుని చేయుట కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు బుద్దు ప్రసాద్ ఆధ్వర్యంలో అర్చక బందం వేద మంత్రాల నడుమ చల్లపల్లి ఎస్టేట్ దేవాలయముల డిప్యూటీ కమీషనర్, కార్యనిర్వహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారికి అమ్మవారికి నూతన పట్టు వస్త్రాలు సమర్పించారు. భక్తులు పాల్గొన్నారు.

జొన్నపాడు శివాలయం ముస్తాబు

ప్రజాశక్తి-నందివాడ : ఈనెల 26న శివరాత్రిని పురస్కరించుకుని పలు శైవాలయాల్లో శివ పార్వతుల కల్యాణోత్సవం నిర్వహించేందుకు ఆలయాలను ముస్తాబు చేస్తున్నారు. స్థానిక జనార్ధనపురంలోని విశ్వేశ్వర స్వామి ఆలయానికి రంగులు అద్ది సుందరంగా అలంకరించినట్లు ఆలయ అధికారి ఈఓ, కాటే వెంకటలక్ష్మి తెలిపారు. ఆలయంలో ఏర్పాటు చేసిన శివలింగానికి అభిషేకాలను నిర్వహించి ఆరోజు సాయింత్రం కల్యాణోత్సవం నిర్వహిస్తామని ఆలయ కమిటీ అధ్యక్షులు తెలిపారు

అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నంలోని స్థానిక రుస్తుంబాద బాలికల ఉన్నత పాఠశాలలో జ్ఞాన జ్యోతి కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ నిర్వహిస్తున్నారు. మచిలీపట్నం సీడీపీఓ కె గ్లోరి మాట్లాడుతూ 3-6 సంవత్సరాల లోపు పిల్లల్లో సమగ్రవికాసం, అభివద్ధికి తోడ్పాటు అందించడమే లక్ష్యంగా విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్యర్యంలో జ్ఞానజ్యోతి శిక్షణ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ రిసోర్స్ పర్సన్స్ వీరబాబు, శ్రీరాములు, ఐసిడియస్ సూపర్వైజర్స్ మాలతీ దేవి, లక్ష్మి, ఉషారాణి, కృష్ణ కుమారి,విజయ కుమారి పాల్గొన్నారు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడివో బివై విష్ణుప్రసాద్

సర్వేలు సకాలంలో పూర్తిచేయాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ మండలంలోని అన్ని గ్రామాలలో సర్వేలు అన్నీ సకాలంలో పూర్తి చేయాలని ఎంపీడీవో బివై విష్ణు ప్రసాద్ కార్యదర్శులను ఆదేశించారు. గుడివాడ ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం గుడివాడ మండలంలోని అందరు పంచాయతీ సెక్రెటరీ లతో రివ్యూ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో విష్ణుప్రసాద్ మాట్లాడుతూ మిస్సింగ్ సిటిజన్స్, హౌస్ హోల్డ్ జియో కోఆర్డినేషన్ సంబంధించిన సర్వే, పి.ఎ.సి.ఎస్ సంబంధించిన సర్వే, ఎంఎస్ ఎంఎస్ సర్వే, నాన్ రెసిడెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ సర్వే, ఇంటింటికి చెత్త సేకరణ చేసి తడి-పొడి చెత్త వేరుచేసి ఎస్డబ్ల్యూపిసి షెడ్కు తరలించాల న్నారు. అలాగే జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు అన్ని గ్రామాల్లో మంచినీటి చెరువులలో నీరు నింపాలన్నారు. ఈ విషయాలపై అందరు పంచాయతీ కార్యదర్శిలకు పైన తెల్పిన అన్ని సర్వేలు పూర్తి చేయవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి శ్రీనివాసరావు, గుడివాడ రూరల్ మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

రైతులకు విశిష్ట సంఖ్యపై అవగాహన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : రైతులకు విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరి అని ఎఓ సునీల్ అన్నారు. రైతులు తమ, భూములకు ఐడీ నంబర్ తప్పని సరిగా పొందాలని కోరుతూ వ్యవసాయాధికారులు విన్నకోట గ్రామంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి ఎల్.సునిల్ మాట్లాడుతూ రైతు సేవాకేంద్రాల్లో ప్రతి రైతు తమ పొలాలకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ ఐడీ నంబర్ ఉంటేనే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, ఇన్పుట్ సబ్సిడీ, భీమా వంటివి వర్తిస్తాయని వివ రించారు. పట్టాదార్ పాస్ బుక్, ఆధార్, బ్యాంకు ఖాతా , మొబైల్ తీసుకుని రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. **ప్రజాశక్తి ఘంటసాల** : భూమి కలిగిన ప్రతీ రైతుకు ఆధార్ కార్డు తరహాలో 11 అం కెలతో కూడిన విశిష్ట సంఖ్యను జారీ చేయటంలో భాగంగా మండలంలోని రైతు సేవా కేంద్రాలలో నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏవో కె.మురళీకష్ణ తెలిపారు. ఇప్పటి వరకు ఘంటసాల మండలంలోని 13 రైతు సేవా కేంద్రాల పరిధిలో దాదాపు 4 వేల మంది రైతుల వివరాలు నమోదు చేశామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందించే ప్రతి పథకానికి ఈ విశిష్ట సంఖ్య తప్పనిసరి అన్నారు. భూమి కలిగిన ప్రతీ రైతు పట్టా దారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకు లింక్ కాబడిన ఫోన్ నెంబర్లతో ఈ నెల 28వ తేదీ లోగా సంబంధిత రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సహాయకుడిని సంప్రదించాలని కె.మురళీకష్ణ తెలిపారు.

నూతన కార్యవర్గం ఏకగ్రీవం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు ఇన్నర్వైలీక్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. రామకృష్ణ రిక్రి యేషన్ క్లబ్ ఆడిటోరియంలో సోమవారం జరిగిన క్లబ్ సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా నర్రాసుధారాణి, కార్యదర్శి అన్నేరాణి, ట్రెజరర్ సూర్యకుమారి, ఎడిటర్ ఉమాదేవి. ఐఎస్వో గా ఉషారాణి ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

పాఠశాలకు పూర్వ విద్యార్థి ప్రోత్సాహం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల జడ్పీ పాఠశాల పూర్వ విద్యార్థి, ఆర్థిక శాస్త్రం విశ్రాంత అధ్యాపకులు జాస్తి కుటుంబరావు స్థానిక హైస్కూల్లో క్రీడలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులకుగాను రూ. 10 వేల చెక్కును హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎం. శ్రీరంగవల్లికి సోమవారం అందజేశారు. జాస్తి కుటుంబరావు 1953లో పదో తరగతి ఘంటసాల జడ్పీ పాఠశాలలో చదివారు. జాస్తి కుటుంబరావు క్రీడలపై మక్కువతో 90 ఏళ్ల వయసులో విజయవాడ ప్రసాదంపాడు నుంచి కుటుంబ సభ్యులతో కలిసి ఘంటసాలకు విచ్చేసి విరాళం అందజేశారు. పదివేల నగదుకు బ్యాంకులో ప్రతి ఏట వచ్చే వడ్డీని క్రీడల్లో ప్రధమ స్థానం పొందిన విద్యార్థులకు అందజేస్తారు. జాస్తి కుటుంబరావు కుమారుడు జగదీష్ చంద్రమోహన్, ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పెదకళ్లేపల్లికి బస్సు సర్వీసులు ఏర్పాటు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఈనెల 26న జరిగే మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అవనిగడ్డ డిపో నుండి ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెదకళ్లేపల్లికి అవనిగడ్డ, చల్లపల్లి నుండి మచిలీపట్నం నుండి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ కే హనుమంతరావు తెలిపారు. అదేవిధంగా శ్రీశైలానికి కూడా ప్రత్యేక బస్సు సర్వీసు నడుపుతున్నట్లు చెప్పారు. భక్తులు సామూహికంగా శ్రీశైలం వెళ్ళదలచిన వారి స్వగ్రామం నుండి డైరెక్ట్ గా బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కావున భక్తులు డిపో వారిని సంప్రదించి ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ ప్రత్యేక బస్సులు మంగళవారం నుండి బుధవారం సాయంత్రం వరకు నడపనున్నట్లు చెబుతూ వీటికి సాధారణ చార్జీలు మాత్రమే వసూలు చేయనున్నట్లు తెలిపారు

ఒలంపియాడ్స్‌లో వివేకానంద విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - మైలవరం : నేషనల్ లెవెల్ మ్యాక్స్ సైన్సు ఒలంపియాడ్‌లో స్థానిక వివేకానంద విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ పి.రాజారెడ్డి, కరస్పాండెంట్ ఎంవి శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒలంపియాడ్స్ హైదరాబాద్ వారు నిర్వహించిన నేషనల్ లెవెల్‌లో మ్యాక్స్ విభాగంలో తమ పాఠశాలకు చెందిన ఎ.అద్విక్ ప్రసూన్, షేక్ నవాబ్ జానీ, పి.కవిక శ్రీ, ఎం.శ్రీకిరణ్, సైన్స్ విభాగంలో వి.జాహ్నవి, షేక్ నవాబ్ జానీ, ఎం.శ్రీ భాను ప్రసాదు నేషనల్ లెవెల్‌లో ర్యాంకులు సాధించారన్నారు. ర్యాంకులు సాధించిన వీరిని ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

దూలాస్ సంస్థ ఆర్థిక సాయం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ నేతాజీ నగర్ వివేకానంద స్కూలు పక్కన నివాసం ఉంటున్న షేక్ మీరాఖాన్ భార్య పఠాన్ మదార్‌బీ కొన్ని నెలలుగా పక్ష వాతంతో మంచంలోనే ఉంటున్నారు. విషయం తెలుసుకున్న దూలాస్ ట్రస్టు, నందిగామ చర్చ్ ఆఫ్ క్రీస్ట్ సొసైటీ అధినేత డాక్టర్ పగిడిపల్లి మణిఆనంద్ మీరాఖాన్ మందులకు ఆర్థిక సహాయంగా రూ.20వేలు అందించారు. కుటుంబ సభ్యులు సంతోషించారు. డాక్టర్ పగిడిపల్లి దేవ సహాయం, పగిడిపల్లి రత్నవినోద్, పగిడిపల్లి జ్ఞాన వరకుమార్ పాల్గొన్నారు.

బాధితురాలి ని పరామర్శిస్తున్న దూలాస్ ట్రస్ట్ చైర్మన్ డా. మణి ఆనంద్, పి.దేవసహాయం

కరాటేలో కొండపల్లి విద్యార్థుల 'టాలెంట్'

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : జవహర్ లాల్ నెహ్రూ మెమోరియల్ ఆల్ ఇండియా ఓపెన్ కరాటే డు ఛాంపియన్షిప్ 2025 ఆదివారం చిలకలూరిపేట శ్రీ వెంకటేశ్వర ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఎల్వే ఫన్యోసి షతోకాన్ కరాటే డు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో జరిగిన పోటీల్లో కొండపల్లి లోని టాలెంట్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో షేక్ ఫరీదా సుల్తానా 15 ఇయర్స్ క్యాటగిరిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఎమ్‌డి యూసుబ్ అండర్ 14 కేటగిరీలో ద్వితీయ, నీలం సందీప్ అండర్ 13 కేటగిరీలో ద్వితీయ, షేక్ ఫౌజియా అండర్ 9 కేటగిరీలో ద్వితీయ, పఠాన్ ఇలియాస్ 14 కేటగిరీలో తృతీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా టాలెంట్ హైస్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అండాలు, కరస్పాండెంట్ ఎస్‌వివిఎస్-ఎన్‌ప్రసాద్ ఉపాధ్యాయులు విద్యార్థులను ట్రైన్ చేసిన కోచ్ మురళిని అభినందించారు.

వాగుల నిండా గండాలే

ఇసుక అక్రమ తవ్వకాలతో పొంచి ఉన్న ప్రమాదాలు

ప్రజాశక్తి - మైలవరం : ఇసుక అక్రమ రవాణాకు వాగులు, వంకలు వాటి ఆనవాళ్లను కోల్పోతున్నాయి. వాల్టా నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇసుకా సురులు యదేచ్ఛగా తోడేస్తుంటే ఎక్కడికక్కడే గోతులు పడటంతో గండాలుగా మారుతున్నాయి. బుడమేరు వాగును యథేచ్ఛగా తోడేస్తుంటే పడిన గోతులతో వర్షాకాలంలో కలిగే అనర్ధాలను గాలికి వదిలేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం నూతన ఇసుక పాలసీని ప్రవేశపెట్టింది. దీంతో అక్రమార్కులకు అడ్డు లేకుండా పోయింది. మైలవరం నియోజకవర్గంలో బుడమేరు వాగు ప్రధానమైంది. సువిశాలంగా ఉన్న వాగులో వర్షాకాలంలో పెద్ద ఎత్తున కొట్టుకు వచ్చి ఇసుక మేటగా ఏర్పడుతుంది. ఆ మేటలే మైలవరం, జి.కొండూరు మండలాల్లోని అక్రమా ర్కులకు వరంగా మారింది. దీర్ఘకాలంగా బుడమేరులోని ఇసుకను అమ్ముకుంటూ చాలామంది జేబులు నింపుకుంటున్నారు. నిర్మాణాలకు కావలసిన ఇసుకతో పాటు మేరువ ఇసుకకు బుడమేరు వనరుగా ఉంది.

రాత్రిళ్లు తరలింపు

రాత్రివేళల్లో ఇసుకను ట్రాక్టర్లు, టిప్పర్లలో సరిహద్దులు దాటిస్తున్నారు. ఇంటి నిర్మాణాలకు ఫ్రీగా ఇసుకను తోలుకోవచ్చని ప్రభుత్వం ప్రకటించడంతో అక్రమార్కులకు వరంగా మారింది. పుల్లూరు, చంద్రగూడెం, సబ్జపాడు, వెల్వడం, చిన్న నందిగామ, మైలవరం, కుంటముక్కల, వెల్లటూరు, ముత్యాలంపాడు, వెలగలేరు గ్రామాల్లో ఇసుక తరలింపునకు అడ్డాలుగా మారాయి. దీంతో ప్రతిచోట కొంతమంది సొంత ట్రాక్టర్లతో ప్రారంభించిన అక్రమ రవాణా నేడు పదుల సంఖ్యలో నిత్యం తరలింపునకు దారితీసింది. పుల్లూరు, చంద్రగూడెం, సబ్జపాడు తదితర గ్రామాల నుండి సరిహద్దు రాష్ట్రమైన తెలంగాణలోని పలు ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇసుకకుగిరాకీ పెరగడంతో రాత్రికి రాత్రికి గో తులు పెట్టి పెద్ద ఎత్తున తరలిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో పుల్లూర్ నుంచి ముత్యాలంపాడు వరకు ఎక్కడ చూసినా పెద్ద పెద్ద గో తులే దర్శనమిస్తున్నాయి. ఇటీవల మండలంలోని పలు గ్రామాల్లో పక్క రాష్ట్రాలకు తరలించేందుకు ఇసుకను డంపు చేశారు. అధికారులు డంపు చేసిన ఇసుకను స్వాధీనం చేసుకుని డంపు చేసిన వారి పై కేసులు నమోదు చేశారు.

రైతుల్లో కలవరం

ప్రస్తుతం వాగుల్లో నీటి ప్రవాహం లేకపోవడంతో గోతులు దర్శనమిస్తున్నాయి. వర్షాలు పడితే వరద పెరిగే నేపథ్యంలో అవి కనిపించవు. మేతకు వెళ్లే పశువులు గోతుల్లోకి దిగితే మత్యువాత పడతాయని రైతుల ఆందోళన చెందుతున్నారు. మరోవైపు భూగర్భ జలాలకు సైతం ప్రమాదం ఏర్పడుతుందని అంటున్నారు. వాగుకు ఆనుకొని ఉన్న పంట పొలాలకు కట్టగా ఉన్న ఇసుకను సైతం వదలకుండా రాత్రి వేళల్లో తవ్వేస్తుండటంతో రైతులు కలవర పడుతున్నారు. అధికారులు స్పందించి ఇసుక అక్రమార్కులకు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

సెంట్రల్ ఎక్సైజ్‌కు ఎంతో ప్రాముఖ్యత

కస్టమ్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : 80 ఏళ్ల క్రితమే అమలులోకి వచ్చిన సెంట్రల్ ఎక్సైజ్ చట్టానికి అపారమైన చారిత్రక, గొప్ప పరిపాలన ప్రాముఖ్యత ఉందని సెంట్రల్ ట్యాక్స్, కస్టమ్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి అన్నారు. లబ్బీపేటలోని జిఎస్‌టి అమరావతి డివిజన్ కార్యాలయంలో సోమవారం 'సెంట్రల్ ఎక్సైజ్ దినోత్సవం' జరిగింది. కార్యక్రమంలో కమిషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ 1944, ఫిబ్రవరి 24న సెంట్రల్ ఎక్సైజ్, సాల్ట్ చట్టం ఆమోదించబడి, అదే రోజు నుండి అమలులోకి వచ్చిందని తెలిపారు. పదకొండు చట్టాల కలయికగా పిలవబడిన సెంట్రల్ ఎక్సైజ్ చట్టం 1966 లో ' సెంట్రల్ ఎక్సైజ్ యాక్ట్ 1944'గా పేరు మార్చుకుందన్నారు. పన్నులు చెల్లించడం, చట్టాలను పాటించడం, వాటి విలువల గురించి అవగాహన కల్పించడమే సెంట్రల్ ఎక్సైజ్ దినోత్సవ ముఖ్య ఉద్దేశమన్నారు. 1971లో సెంట్రల్ ఎక్సైజ్ కమిషనరేట్‌ను గుంటూరులో ఏర్పాటు చేసిందన్నారు. అప్పట్లో పొగాకు పంట గుంటూరు జిల్లాలో ఎక్కువగా పండటం, పొగాకుపై ఎక్సైజ్ డ్యూటీ ఉన్నందున గుంటూరుకు ప్రాముఖ్యత పెరిగి, గుంటూరు కేంద్రంగా సెంట్రల్ ఎక్సైజ్ హెడ్ క్వార్టర్స్ కార్యాలయం వెలిసిందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జనవరి నెల వరకు గుంటూరు సి.జి.ఎస్.టి (ఐదు జిల్లాల పరిధి) కమిషనరేట్ 100 కోట్ల లక్ష్యం లో 110.49 కోట్లను సాధించిందని కమిషనర్ వెల్లడించారు. అనంతరం కమిషనర్ సెంట్రల్ ఎక్సైజ్ డే కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బెంగుళూరులో ఈ నెల 21 నుంచి 23 వరకు జరిగిన 54 వ ఆల్ ఇండియా సెంట్రల్ రెవెన్యూ క్రీడా పోటీలలో రజిత పతకాలు సాధించిన పి.వెంకటాచలం, పి.వెంకటేశ్వర్లును కమిషనర్ నరసింహారెడ్డి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు.

వేడుకల్లో పాల్గొన్న నరసింహారెడ్డి, తదితరులు

వెంకటేశ్వర్లు వంద మీటర్ల పరుగు పందెంలో రజిత పతకం సాధించగా, వెంకటాచలం 40 ప్లస్ సింగిల్స్, డబుల్స్‌లో రెండు రజిత పతకాలు సాధించి శాఖకు గర్వకారణంగా నిలిచారని కమిషనర్ పేర్కొన్నారు. వారు వృత్తి పరమైన బాధ్యతల్లోనే కాకుండా క్రీడల్లోను ప్రతిభ చూపించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్లు బి.ఆనందకుమార్, ఎం.నాగరాజు, బి.రవికుమార్ సూపరిం టెండెంట్లు గాదె శ్రీనివాసరెడ్డి, ఎం.గిరిబాబు, పి.నాగేశ్వరరావు, సిహెచ్.ఈశ్వర్, కాకర్ల పాల్గొన్నారు.

కంటి కేన్సర్‌పై అవగాహన అవసరం

డాక్టర్ అనూష గంగూలీ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : కంటికి కేన్సర్‌పై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఎల్‌విపిఐఐ వైద్యులు డాక్టర్ అనూష గంగూలీ తెలిపారు. ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కోడే వెంకటాద్రి చౌదరి క్యాంపస్‌లో సోమవారం కంటి కేన్సర్ సవాళ్లు, చికిత్స అనే అంశాలపై జరిగిన సదస్సులో ఆమె మాట్లాడుతూ చాలా మంది కేన్సరు ఊపిరితిత్తులు, రొమ్ము, లేదా చర్మానికి సంబంధించిందని అనుకుంటారని, కానీ కేన్సరు కళ్లను కూడా ప్రభావితం చేస్తుందని అన్నారు. కంటి కేన్సర్ అరుదైనప్పటికీ, త్వరితంగా గుర్తించకపోతే అది ప్రాణాంతకం కావచ్చు, శాశ్వతంగా చూపు పోవడానికి లేదా కంటిని పూర్తిగా తీసివేయడానికి దారితీయవచ్చన్నారు. దురదృష్టవశాత్తూ, అవగాహనా లోపం చాలా కేసులు తీవ్రమైన దశలో గుర్తించబడటానికి దారితీస్తుందన్నారు. ఆ దశలో చికిత్స కష్టతరం అవుతుందన్నారు. కంటి కేన్సర్ కేసులు పెరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా బాల్య కంటి కేన్సర్ల అధికమవుతున్నాయన్నారు. పిల్లలలో ప్రాణాంతకమైన కంటి కేన్సర్ రెటినోబ్లాస్టోమా ఇతర దేశాలకంటే భారతదేశంలో ఎక్కువగా ఉందని, ప్రపంచవ్యాప్తంగా రెటినో బ్లాస్టోమాకేసుల్లో అత్యధిక సంఖ్య ఆసియా పసిఫిక్ ప్రాంతంలోనే నమోదవుతున్నాయన్నారు. పెద్దవారిలో ఉన్న సాధారణ కంటి కేన్సర్లలో ఆక్యులర్ సర్ఫేస్ స్క్వామస్ నియోప్లాసియా (ఓఎస్ఎస్ఎన్) సెబాసియస్ గ్లాండ్ కార్సినోమా ఉన్నాయని, 10 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న వారిలో ఓఎస్ఎస్ఎన్ ప్రధాన కంటి కేన్సర్‌గా ఉందన్నారు. జన్యువర కుటుంబ కారకాలు, యూవీకి గురికావడం, రోగ నిరోధకశక్తి తగ్గిన పరిస్థితులు ధూమపానం వంటి వ్యక్తిగత అలవాట్లతో సహా వివిధ ప్రమాద కారకాలవలన కంటి కేన్సర్లు అభివృద్ధి చెందుతాయన్నారు. లక్షణాలు స్పష్టంగా కనిపించకపోవచ్చని, ఇది కంటి కేన్సర్‌ను త్వరగా గుర్తించడంలో ఉన్న పెద్ద సవాళ్లలో ఒకటి అన్నారు. తరచుగా ఇది క్రమబద్ధమైన కంటి పరీక్షల్లో బయటపడుతుందని, త్వరిత నిర్ధారణకు క్రమబద్ధమైన కంటి పరీక్షలు చాలా ముఖ్యం అని చెప్పారు. కంటిలో ఒక తెల్లని ప్రతిబింబం (రెటినోబ్లాస్టోమా ముఖ్య సంకేతం), చెదిరిన చూపు లేదా ఉన్నట్టుండి చూపు పోవడం, ఐరిస్ (కంటిలోని రంగు భాగం) పై ఒక నల్లని లేదా పెరుగుతున్న మచ్చ, ఒక కన్ను ఉబ్బడం లేదా కంటి ఆకారంలో ఉన్నట్టుండి మార్పు, కనురెప్పపై లేదా కంటి చుట్టూ ఒక గడ్డ, కాంతిమెరుపులు, వంపు తిరిగిన గీతలు లేదా తేలియాడే మచ్చలను చూడటం, కంటి ఎరుపుదనం, దీర్ఘకాలంగా చికాకు లేదా ఇన్ఫమేషన్, కంటిలో లేదా కంటి చుట్టూ నొప్పి వంటి కొన్ని లక్షణాలని చెప్పారు. ఎల్‌విపిఐఐలో అధునాతనమైన వైద్య పద్ధతుల్లో చికిత్స అందిస్తున్నట్టు తెలిపారు.

కెఎఫ్‌సిలో '99'కు ప్రత్యేక ఆర్డర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కెఎఫ్‌సి రెస్టారెంట్‌లో రూ.99లకే క్రిస్పీ, ఫింగర్ చికెన్ గుడ్ బోన్‌లెస్ పొందొచ్చని రెస్టారెంట్ ప్రతినిధి ఎం.అనిల్ ఒక ప్రకటనలో తెలిపారు. చికెన్ లవర్స్ కెఎఫ్‌సీ బెస్ట్ సెల్లింగ్ మెనూ నుంచి రెండు రుచికరమైన బోన్‌లెస్ ఎంపికలను ఆస్వాదించ వచ్చన్నారు. మృదువుగా, సుగంధ ద్రవ్యాల మిశ్రమంతో పూత పూయబడిన బోన్‌లెస్ చికెన్ స్ట్రిప్స్ బోల్డ్ క్రిస్పీ అల్టిమేట్ స్నాక్‌గా నిలుస్తాయని తెలిపారు. బైట్-సైజ్‌లో ఏదైనా తినాలని కోరుకునే చికెన్ ప్రియుల కోసం, అద్భుతమైన రుచికరమైన చికెన్ పాప్‌కార్న్‌ను ఎంచుకుని పాప్ చేయొచ్చని, ఇది బయట చాలా క్రిస్పీగా, లోపల జ్యూసీగా ఉంటుందని తెలిపారు. ప్రతి బైట్‌లోనూ కెఎఫ్‌సీ సిగ్నేచర్ ఎపిక్ రుచిని అందిస్తుందని తెలిపారు. కెఎఫ్‌సీ యాప్ ద్వారా లేదా వెబ్‌సైట్‌లో, 1200 పైగా కెఎఫ్‌సీ రెస్టారెంట్లలో డైన్-ఇన్, టేక్‌అవే ద్వారా కెఎఫ్‌సీ బోన్‌లెస్ రేంజ్‌ను ఆస్వాదించవచ్చని తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణ సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.